తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
11 అక్టోబర్ 2026
పేజీలు - 12

## రామప్ప భక్తులకు శుభవార్త

- ఏళ్ల నాటి సోమసూత్రాన్ని పునరుద్ధరించిన పురావస్తు శాఖ
- ఈ నెల 12 నుండి వినియోగంలోకి సోమసూత్రం
- ఉదయం 6 నుండి 11 గంటల వరకు అభిషేకం చేసుకునేందుకు అవకాశం



వార్త మెయిన్ 7లో

## మృతదేహమెక్కడ?

- అజాంనగర్ అడవిలో దారుణం.. రైతు మృతి..
- వన్యప్రాణుల వేటకు అమర్చిన విద్యుత్ తీగలే ప్రాణం తీశాయా?
- పోడు భూమి సాగుకు వెళ్లిన జడల అశోక్ అనుమానాస్పద మృతి
- కొంతమంది గుర్తించి సమాచారం ఇచ్చేలోపే అదృశ్యమైన మృతదేహం!
- కుటుంబ సభ్యులు, గ్రామస్తుల ఆందోళన..
- పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా
- అడవిలో ఏం జరిగింది? మృతదేహం ఏమైంది? సమగ్ర విచారణకు డిమాండ్



వార్త మెయిన్ 3లో



## ఘనంగా బతుకమ్మ సంబురాలు ప్రారంభం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంగిలిపూల బతుకమ్మతో తొమ్మిది రోజుల పూల పండుగకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రమైన భూపాలపల్లిలోని ప్రధాన కూడళ్లు, అమ్మవారి ఆలయాలు, కాలనీలు, గ్రామాల్లో ఆడపడుచులు ఉదయం నుంచే రంగురంగుల పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళ సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు. గునుగు, తంగేడు, బంతి, చేమంతి, కట్ల, గుమ్మడి పూలతో పేర్చిన బతుకమ్మలు కనువిందు చేశాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... అంటూ సాగిన పాటలతో భూపాలపల్లి పూల వనంగా మారింది. బతుకమ్మ వేడుకలు కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, ప్రకృతితో మమేకానికి ప్రతీక అని మహిళలు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజూ ఒక్కో రకమైన నైవేద్యంతో బతుకమ్మను కొలుస్తామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ నిమజ్జనాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్, పంచాయతీ, పోలీసు శాఖలు ఏర్పాట్లు చేస్తున్నాయి. చెరువులు, కుంటల వద్ద లైటింగ్, బారికేడ్లు, భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



## పేదింటి పెళ్లికి సర్కారు భరోసా

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, అక్టోబర్ 10, (జనంసాక్షి) :** పేదింటి పెళ్లికి సర్కారు భరోసా ఇస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నెన్నెల, బిమిని, కన్నెపల్లి, కాసిపేట మండలాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల ఇంటికి భారం కాదు, ఇంటి మహాలక్ష్మి అని, ఆడపడుచు పెళ్లికి సర్కారు కానుకగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అందిస్తుందని అన్నారు. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన కొనసాగిస్తూ ప్రజా పాలన చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గిర్ధవర్ సులోచన రాథోడ్, నెన్నెల మాజీ సర్పంచ్ తోట శ్రీనివాస్, ఇతర మండల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో 45 పాఠశాలలకు మరుగుదొడ్లు

- రూ.3.069 కోట్ల నిధులు మంజూరు
- అసెంబ్లీలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రస్తావనతో కదలిక



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్, 10,(జనంసాక్షి ):** నిర్మల్ నియోజకవర్గంలోని 45 ప్రభుత్వ పాఠశాలల్లో బాలురు, బాలికల కోసం 64 మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3.069 కోట్ల నిధులు మంజూరు చేసింది. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఈ పనులు చేపట్టేందుకు సంబంధిత ఉత్తర్వుల ద్వారా నిధులు కేటాయించింది.

ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతుల కొరతపై గతంలో శాసనసభలో నిర్మల్ ఎమ్మెల్యే, భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రస్తావించారు. ముఖ్యంగా బాలికలకు మరుగుదొడ్లు లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతుల లేమిని వివరిస్తూ పాఠశాల విద్యాశాఖ గణాంకాలను సభ ముందుంచి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

రాష్ట్రంలో 1,859 పాఠశాలల్లో తాగునీటి వసతి లేదని, 1,752 పాఠశాలల్లో మహిళలకు మరుగుదొడ్లు లేవని, 21,126 పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర తలసరి ఆదాయం అధికంగా ఉందని చెబుతున్న ప్రభుత్వం.. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించడంలో ఎందుకు వెనుకబడిందని ప్రశ్నించారు.

ఈ నేపథ్యంలో నిర్మల్ నియోజకవర్గంలోని 45 పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అసెంబ్లీలో తాను లేవనెత్తిన అంశం ఫలితంగానే నిధులు మంజూరయ్యాయని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వర్గీయులు హర్షం వ్యక్తం చేశారు.



## ఇంటిపై సోలార్ ఏర్పాటు చేసుకోండి..

- విద్యుత్ బిల్లును జీరోకు తగ్గించుకోండి!
- పీఎం సూర్య ఘర్ పథకం రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి..
- టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈల విజ్ఞప్తి

**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 10(జనం సాక్షి):** గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకుని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.బిక్షపతి కోరారు.

వార్త మెయిన్ 7లో

## యువతలో స్నేహం, స్ఫూర్తి, ఐక్యత నింపడానికే సల్మాన్ ఖాన్ స్మారక క్రీడలు

### ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పుట్టమధుకర్



**మహదేవపూర్, అక్టోబర్ 10 (జనంసాక్షి):** యువతలో స్నేహభావం, స్ఫూర్తి, ఐక్యతను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను అలవర్చడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ బాధ్యులు, మాజీ ఎమ్మెల్యే పుట్టమధుకర్ అన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వర్గీయ సల్మాన్ ఖాన్ స్మారక దసరా క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం రోజున పుట్ట మధుకర్ మాట్లాడుతూ, మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఎంతోమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయాలంటే తగిన ప్రోత్సాహం అవసరమన్నారు. మహదేవపూర్ గ్రామ ఉపసర్పంచ్‌గా సల్మాన్ ఖాన్ గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, యువత పట్ల నిబద్ధతతో పాటు పెద్దల పట్ల గౌరవం కలిగిన వ్యక్తిగా అందరితో కలిసిమెలిసి ఉండేవారని గుర్తు చేసినారు. అదేవిధంగా సల్మాన్ ఖాన్ మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన తండ్రి మహమూద్ ఖాన్‌కు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. సల్మాన్ ఖాన్ ఆశయాలను కొనసాగిస్తూ స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న మాజీ సర్పంచ్ శ్రీపతి బాపుతో పాటు సహకరిస్తున్న నాయకులు, యువతను అభినందించారు. ప్రతి ఏటా సల్మాన్ ఖాన్ పేరిట క్రీడా పోటీలు నిర్వహించాలని, ఇందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెండ్యాల మనోహర్ ,అన్నకారి ప్రకాష్, తడకల రమేష్ , అన్నారం సర్పంచ్ నీర్ల ప్రభాకర్. మాజీ సర్పంచ్ రత్న మొండన్న, ఒడేటి రవీందర్ రెడ్డి, పోత వెంకటస్వామి, వెన్నంపల్లి కూర తోట రాకేష్. మహేష్, లింగాల రామయ్య,కేదారి గీత. అన్నమనేని అరుణ, సప్పు, చంద్రకళ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమానులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన గిరిజన బిడ్డ

### రాథోడ్ వర్షను సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నెరడిగొండ అక్టోబర్10(జనంసాక్షి):** మండలంలోని బుగ్గారాం బి గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన రైతు రాథోడ్ బలరాం కుమార్తె రాథోడ్ వర్ష ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా వారిని అభినందిస్తూ శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వ్యవసాయం చేస్తూ కూతురిని ఉన్నత చదువులు చదివిస్తున్న రాథోడ్ బలిరాంను అభినందించి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించారు. చదువులో రాణించి కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, రిటైర్డ్ ఉద్యోగి జాధవ్ అంబరావు యువ నాయకులు రాథోడ్ సురేందర్ పాండు తదితరులు ఉన్నారు.

## జనగామ జిల్లా ఆవిర్భావ వేడుకలకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలి



**దేవరుప్పుల, అక్టోబర్ 10 (జనం సాక్షి):** జనగామ జిల్లా ఆవిర్భావ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించి, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని టీ పాయింట్ వద్ద ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నేడు జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద జరిగే వేడుకలకు జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు.జనగామ అభివృద్ధికి కేసీఆర్ పాలనే పునాది అని పేర్కొంటూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లా ఏర్పాటు, మెడికల్ కళాశాల, మాతా శిశు ఆసుపత్రి, పలు ఆలయాల అభివృద్ధితో పాటు దేవాదుల నీటితో ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు కృషి చేశామని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. ఈ సమావేశంలో దేవరుప్పుల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ అధ్యక్షుడు బస్వా మల్లేశం, ఏల సుందర్, చింత రవి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ఎంగిలిపూల బతుకమ్మ ప్రారంభం

### మహిళల్లో ఉత్సాహం



**కౌటాల అక్టోబర్ 10 జనం సాక్షి** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు కౌటాల మండలంలో ప్రారంభమయ్యాయి. పూల పండుగ ప్రారంభంతో పల్లెలు, పట్టణాల్లో పండుగ సందడి నెలకొంది. మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకుంటున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల విశిష్టతకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తోంది. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకల్లో ప్రతిరోజూ ప్రత్యేకమైన బతుకమ్మలను తయారు చేసి పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ పూల పండుగ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది.

# నీలాయపల్లిలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

### ఏర్పాట్లను పర్యవేక్షించిన సర్పంచ్ పోలవేణి తిరుపతి



**తాండూర్, అక్టోబర్ 10(జనం సాక్షి)** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు నిలువెత్తు రూపం, ఆడబిడ్డల ఆత్మగౌరవ ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సంబరాలు మంచిర్యాల జిల్లా నీలాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో మొదటి రోజైన "ఎంగిలి పూల బతుకమ్మ" పండుగకు గ్రామపంచాయతీ పరిధిలో అన్ని ఏర్పాట్లను సర్పంచ్ పోలవేణి తిరుపతి దగ్గరుండి పూర్తి చేయించారు. మన తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబించేలా భక్తిశ్రద్ధలతో, తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, గ్రామంలోని ఆడబిడ్డలు ఆటపాటలతో, కోలాహలంతో ఎంతో ఆనందంగా జరుపుకునే ఈ పండుగకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ పరిధిలోని నీలాయపల్లి, వడ్డెర కాలనీ, మరియు పుల్లయ్య గూడెంలలో మహిళలు బతుకమ్మ ఆడేందుకు వీలుగా ఆయా ప్రాంతాలను చదును చేయించి, మట్టి పోయించారు. రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక విద్యుత్ దీపాలను (లైటింగ్) ఏర్పాటు చేయించారు. అదేవిధంగా, నీలాయపల్లిలోని స్థానిక చెరువు వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, మహిళలు సురక్షితంగా నీటిలోకి వెళ్లి బతుకమ్మలను నిమజ్జనం చేసేలా ఘాట్లను సిద్ధం చేయించారు. గ్రామంలో పండుగ వాతావరణం ఉట్టిపడేలా చేసిన ఈ ఏర్పాట్లలో సర్పంచ్‌తో పాటు పంచాయతీ సెక్రెటరీ రంజిత్, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు చురుగ్గా పాల్గొన్నారు. గ్రామ ఆడబిడ్డల సంక్షేమం, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తూ చేసిన ఈ ఏర్పాట్లపై స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## చేతుల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 10(జనంసాక్షి):** ఏరియా ఆసుపత్రిలో డీవైసీఎంఓ డాక్టర్ మధుకుమార్ ఆధ్వర్యంలో చేతుల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుకుమార్ మాట్లాడుతూ వైద్యులు, స్టాఫ్ నర్సులు, వార్డు అసిస్టెంట్లు, టెక్నీషియన్లు, వంట సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు సహా ఆసుపత్రిలో పనిచేసే ప్రతి ఒక్కరూ చేతుల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సరైన సమయంలో, సరైన పద్ధతిలో చేతులు కడుక్కోవడం ద్వారా అంటువ్యాధులు, డయేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. చేతులు శుభ్రం చేసుకునే విధానాన్ని సిబ్బందికి వివరించారు. ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ సహకారంతో, సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ పీఓ మాథర్ సాహెబ్, మ్యాట్రన్ విజయకుమారి, ఓఎస్ కృష్ణమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, యూనియన్ నాయకులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలన్నీ కలిసి కేంద్రాన్ని గద్దె దించాలి

- దేశంలో విప్లవం తీసుకువస్తాం
- వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద సీజేపీ నాయకుల డిమాండ్



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 10 (జనం సాక్షి)** ప్రతిపక్షాలన్నీ కలిసి కేంద్రాన్ని గద్దదించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు వరంగల్ రైల్వేస్టేషన్లో శనివారం విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగ కల్పించిన హక్కుతో ఢిల్లీ పోతుంటే మధ్యలో అరెస్ట్ చేశారు. ఇది అన్యాయం అన్నారు.దేశంలో విప్లవం తీసుకువస్తాం. దేశంలో మార్పు కోసం ఉద్యమం చేపట్టినట్లు తెలిపారు. మొన్న రాత్రి నుంచి నిద్ర లేకుంట ఉన్నాం. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన ప్రైవేట్ రెస్టారెంట్ కు తరలించారు. శాంతియుతంగా నిరసన తెలిపే స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు. బిజెపి మేం వ్యతిరేకులాం కాదు. ప్రశ్నించే హక్కు లేదా.. మాకు జైల్లో పెడితే.. భయపడితాం అనుకుంటే తప్పు దేశంలో మరొక ఉద్యమం మొదలైంది అన్నారు. ఒక వ్యక్తిని కాపాడేందుకు మోదీ, అమిత్ షా ప్రయత్నం చేస్తున్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తప్పా... ఉగ్రవాదులను తరలించిన తరహాలో.. మాముల్ని తరలించారు. ఎన్ని నిర్భందలు చేసిన.. అక్రమ కేసులు పెట్టిన భయపడం అన్నారు.జ్ఞానేశ్వర్ పదవికి రాజీనామా చేసే వరకు మా ఉద్యమం ఆగదు అని స్పష్టం చేశారు. విలేకరులతో మాట్లాడిన వారిలో బిజెపి నాయకులు స్టాన్లీ కోరాని, రాజేష్ , రంగ సాయి రెడ్డి, గ్యారీ మ్యాచుస్ తదితరులున్నారు.

## జనగామ జిల్లా ఆవిర్భావ వేడుకలకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి రావాలి

**బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి పిలుపు**



**దేవరుప్పుల అక్టోబర్ 11( జనం సాక్షి)** జనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించే వేడుకలు, బైక్ ర్యాలీకి దేవరుప్పుల మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి పిలుపునిచ్చారు. దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులంతా నేడు ఉదయం 10 గంటలలోపు జనగామ చౌరస్తాకు చేరుకుని బైక్ ర్యాలీలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్ మాజీ అధ్యక్షుడు బస్వా మల్లేశం ఏల సుందర్ సర్పంజ్ చింత రవి కోతి ప్రవీణ్ బానోతు రాజన్న తాటిపల్లి మహేష్ వంగ అర్జున్ పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు అందుబాటులో పాలక మండలి సభ్యులు సమస్యల పరిష్కారానికి కృషి



**పాలకుర్తి. అక్టోబర్ 10 (జనంసాక్షి)** ప్రజా సమస్యల సాధనకు "ప్రజల వద్దకు ప్రజా ప్రతినిధులు"కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జనగామ జిల్లా, పాలకుర్తి మండల మేజర్ గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక 5వ వార్డు సభ్యుడు వీరమనేని హన్మంత రావు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం అందుబాటులో ఉండి. తన వార్డులో ఉన్న ప్రజల సమస్యలను సావదనంగా విని. వాటి పరిష్కారం కోసం అడుగులు వేశారు. విన్నూత్న రీతిలో ప్రజా సమస్యల వినతులకై గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో పాలక మండలి సభ్యులు ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పనితీరును స్వాగతిస్తూ, గ్రామ ప్రజలు పాలకమండలి సభ్యులను అభినందిస్తున్నారు.

# లక్షల నిధులు మట్టిపాలు

- రూపు రేఖలు మారాయి కని నీరేది
- ఎండిన చెరువు ఎగిరిపోయిన ఆశలు





**కౌటాల అక్టోబర్ 10 జనం సాక్షి :** ఊరి చెరువు ఒకప్పుడు ఆ గ్రామ ప్రజల జీవనధారం, పశువుల దాహార్తిని తీర్చే కల్పతరువు, భూగర్భ జలాలను పెంచే అమృత భాండాగారం,కాలక్రమేణా పూడిక పేరుకుపోయి, కరకట్టలు తెగిపోయిన ఆ చెరువుకు మళ్లీ పూర్వవైభవం తెస్తామని, గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వారా 40లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు మంజూరయ్యాయి. జేసీబీలు వచ్చాయి, మట్టిని తవ్వాయి, కట్టలను బలోపేతం చేశాయి. చూస్తుండగానే మద్దెల కుంట చెరువు కొత్త రూపు సంతరించుకుంది. కానీ, ఇంతా చేసి ఏం లాభం? నేడు ఆ చెరువు వైపు చూస్తే గుండె తరుక్కుపోతుంది.మండలం లోని ముత్తంపేట్ గ్రామ మద్దెల కుంటలో చుక్క నీరు చేరడం లేదు.

**రూపురేఖలు మారాయి.. కానీ నీరేది?**

నిధుల విడుదలతో గ్రామానికి మేలు జరుగుతుందని ఆశించిన రైతన్నల ఆశలు అడియాశలయ్యాయి. చెరువు పూడికతీత పనులు కాగితాల మీద, ఫొటోల్లో ఘనంగానే కనిపించాయి. కట్టలను అందంగా తీర్చిదిద్దారు, సమస్య ఎక్కడుందో అధికారులు గమనించలేదు. చెరువులోకి నీరు వచ్చే ప్రధాన కాలువలు (ఇన్‌ఫ్లో చానెల్స్) పూర్తిగా పూడిపోయాయి,ఆక్రమణలకు గురయ్యాయి. దీంతో వర్షాలు పడినా ఆ నీరంతా పక్కనే ఉన్న వాగుల్లోకి కొట్టుకుపోయిందే తప్ప, లక్షలు పెట్టి తవ్విన చెరువులోకి ఒక్క చుక్క నీరు కూడా చేరలేదు.

**నిధుల దుర్వినియోగంపై గ్రామస్థుల ఆగ్రహం**

40లక్షల రూపాయలు ఖర్చు పెట్టి చెరువును బాగు చేశామని బోర్డులు పెట్టారు. కానీ చెరువులోకి నీరు వచ్చే దారులను మాత్రం పట్టించుకోలేదు. నీరు రానప్పుడు ఈ కట్టలు, ఈ తవ్వకాలకు పెట్టిన ఖర్చంతా వృథానే కదా?అని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రణాళిక లేని పనుల వల్లే జరిగిందని, నిధులు కేవలం కాంట్రాక్టర్‌ల జేబులు నింపడానికే ఉపయోగపడ్డాయని గ్రామస్థులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

**ఎండిన చెరువు ఎగిరిపోయిన ఆశలు**

చెరువు నిండితే తమ బావుల్లో, బోరుబావుల్లో నీటి మట్టం పెరుగుతుందని, యాసంగి (రబీ) పంటలు సమృద్ధిగా పండుతాయని ఆశించిన రైతులకు ఇప్పుడు నిరాశే మిగిలింది. చెరువు చుట్టుపక్కల భూములు ఇప్పుడు ఎడారిని తలపిస్తున్నాయి. పశువులకు తాగడానికి కూడా నీరు దొరకని పరిస్థితి ఏర్పడింది.

**ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరుస్తారా?**

కేవలం నిధులు ఖర్చు చేయడం, బిల్లులు పాస్ చేసుకోవడం మీదే ఉన్న శ్రద్ధ.చెరువులోకి నీటిని తీసుకురావడంపై పెట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, చెరువుకు నీరందించే కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించి, నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఈ లక్షల ఖర్చు కేవలం ప్రచారానికే పరిమితమై, చెరువు ఎప్పటికీ ఎడారిగానే మిగిలిపోతుంది.

# రామప్ప పరిరక్షణకై ప్రతి ఒక్కరూ ఉద్యమించాలి

- వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిని నిలిపివేయాలి
- మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాదావత్ రాజు



**వెంకటాపూర్(రామప్ప),అక్టోబర్ 10(జనం సాక్షి):-** తెలంగాణ చారిత్రక సంపద, ప్రపంచ వారసత్వ ప్రదేశమైన రామప్ప పరిసరాల్లో ప్రతిపాదిస్తున్న సింగరేణి ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల విధ్వంసాన్ని వెంటనే ఆపాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాదావత్ రాజు డిమాండ్ చేశారు.మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అద్దునూరి యాదగిరి,ప్రధాన కార్యదర్శి దిలీప్ ఆధ్వర్యంలో శనివారం జంగాలపల్లి నుండి వెంకటాపూర్ వరకు చైతన్య పాదయాత్ర నిర్వహించారు.ఈ పాదయాత్ర ములుగు జిల్లాలోని జంగాలపల్లి నుంచి వెంకటాపూర్ మండల కేంద్రం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక సభ్యులు దారి వెంట ఉన్న గ్రామాల్లోని ప్రజలను, రైతులను కలుస్తూ ఓపెన్ కాస్ట్ వల్ల జరిగే నష్టాన్ని వివరిస్తూ చైతన్యపరిచారు. అనంతరం ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ వెంకటాపూర్ కి చేరుకొని వారికి మద్దతు తెలిపారు. అనంతరం వెంకటాపూర్ మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదావత్ రాజు మాట్లాడారు.రామప్ప ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిని ఏర్పాటు చేయడం వల్ల పురాతన కట్టడమైన రామప్ప దేవాలయం ధ్వంసం కావడం ఖాయమన్నారు. బ్లాస్టింగ్‌ల వల్ల పర్యావరణ విధ్వంసం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ఇక్కడి జీవవైవిధ్యాన్ని, చరిత్రను సమాధి చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రామప్ప చెరువు ఈ ప్రాంత ప్రజలకు కల్పతరువు లాంటిదని, కాకతీయులు తవ్విన రామప్ప చెరువు 800 ఏళ్లుగా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తోందని తెలిపారు. అలాంటి చెరువు ఓపెన్ కాస్ట్ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి, చెరువు బీటలు వారి ఎడారిగా మారుతుందని అన్నారు. ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల వల్ల వచ్చే దుమ్ము, ధూళి, శబ్ద కాలుష్యంతో వేల ఎకరాల వరి పంటలు దెబ్బతింటాయని, తాగడానికి కూడా నీరు దొరకని పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. యునెస్కో గుర్తించిన రామప్ప ఆలయానికి కేవలం కొన్ని కిలోమీటర్ల దూరంలోనే బ్లాస్టింగ్‌లు జరిపితే, ఆ ప్రకంపనలకు ఆలయం కూడా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ప్రపంచ వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ఈ ప్రాంత ప్రజలకు ఉందన్నారు. రామప్ప పరిరక్షణకై ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వెంకటాపూర్ పరిసరాల్లో ప్రతిపాదిత ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేసి, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ పాదయాత్రలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు పాలకుర్తి శ్రీనివాస్, కందికొండ లవకుమార్, పొన్నాల రమేష్, పద్మజ, అచ్యుత్, గణేష్, సురేందర్, శ్రీనివాసు పాల్గొన్నారు.

# దుర్గమ్మా...దీవించమ్మా..!

# నేటి నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం





**చెన్నారావుపేట, అక్టోబర్ 10 ( జనం సాక్షి):** సకల జగత్తుకు మూలం.... త్రిమూర్తులకు శక్తి ప్రదాత అయిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు నేడు 11న ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పలు ఏర్పాట్లను నిర్వహిస్తున్నారు. మహాలయ అమావాస్య మరుసటి రోజు నుంచి విజయదశమి వరకు తొమ్మిది రోజులు తొమ్మిది రూపాయల్లో అమ్మవారు దర్శనమిస్తారు. దసరా మరుసటి రోజు శోభాయాత్ర నిర్వహించి అమ్మవారి విగ్రహాలను జలాశయాల్లో నిమజ్జనం చేస్తారు. దుర్గామాతను పూజిస్తే సకలం ఫలప్రదం అవుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**దుర్గామాత అవతారం**: పూర్వం దుర్గుడు అనే అసురుడు ( రాక్షసుడు) దేవతలను హింసించేవాడు. అసురుడుని అంతం చేసేందుకు దేవతలందరి శక్తి సరిపోలేదు. అందరూ కలిసి స్వరూపాలకు అధిపతిగా శ్రీదేవి- దుర్గాదేవిని సృష్టించారు. శివుడి నుంచి, విష్ణువు భుజాలు, బ్రహ్మ చరణాలు, ఇంద్రుని నడుము, వరుణుడి తొడలు, కుబేరుడి నాసిక, చంద్రుడి శిరోజాలు, పృధ్వి పిరుదులు, యముడి కేశాలతో దుర్గామాత అవతరించి ఆ రాక్షసుడిని వధించింది.

**బాల త్రిపుర సుందరి:** భారతి, భాగ్యవి, భవాని అంశతో ఉద్భవించిన బాల త్రిపుర సుందరిని ఆదిశక్తిగా పిలుచుకుంటారు. సకల చరాచర సృష్టి, స్థితి, లయలను పర్యవేక్షిస్తుంది. లక్ష్మీ,పార్వతి, సరస్వతి ముగ్గురి అంశలను కలిగి ఉన్నదే బాల త్రిపుర సుందరి. ఈ అమ్మవారిని పూజిస్తే మంచి జరుగుతుందని ప్రతి ఒక్కరి నమ్మకం.

**అన్నపూర్ణాదేవి:** అన్నపూర్ణాదేవి కాశీలో కొలువై ఉంటుంది. తన శక్తితో ఆ ప్రాంతంలోని వారందరికీ కడుపుకు తిండి కొరత లేకుండా చూస్తుందనేది అక్కడి వారి నమ్మకం. జీవకోటికి అవసరమైన ఆహారాన్ని ఆ అమ్మవారే అందిస్తుందని విశ్వాసం. అన్నపూర్ణ రూపంలో అమ్మవారిని కొలిస్తే పంటలు సమృద్ధిగా పండుతాయని మరో నమ్మకం.

**గాయత్రీ దేవి:**గాయత్రి మంత్రంలో 24 మంది దేవతల బీజాక్షరాలుగా ఉన్నాయి. ఈ బీజాక్షరాల పఠనం ద్వారా మనిషికి తేజో సంపన్నమైన వ్యక్తిగా సంఘంలో గుర్తించబడతారు. సమస్త వేద పారాయనిగా గాయత్రీ మాతకు మంచి పేరు ఉంది. ఈ మంత్రం పఠిస్తే తిరుగు ఉండదంటారు. అందుకే సకల సౌఖ్యం కలుగుతాయనేది ప్రతి ఒక్కరి విశ్వాసం.

**లక్ష్మీదేవి:**పాల సముద్ర రాజపుత్రికగా పద్మం నుంచి జన్మించిన తల్లిగా సర్వలోకాలకు బ్రహ్మాది దేవతలకు ఆరాధ్య రూపంగా లక్ష్మీదేవి కొలువబడుతుంది. ప్రతి ఒక్కరి జీవితం లక్ష్మీ కటాక్షం పైనే ఆధారపడి ఉంటుందనేది నిజం. ధనం లేకపోతే బతుకు ఎంత దుర్భరమో చెప్పక్కర్లేదు. అందుకే అందరూ లక్ష్మీదేవిని పూజిస్తారు.

**సరస్వతీ దేవి:**సరస్వతీ నమస్తుభ్యం... వరదే కామరూపిణి అని చదువుతాం. విద్యకు మూలం సరస్వతి దేవి. అమ్మవారి ఆశీస్సులు లేనిదే ఎవ్వరూ జ్ఞానులు కాలేరు. సకల విద్య పారాయునిగా ఆమె వెలుగొందింది. బాసరలోని సరస్వతీ దేవి ఆలయం భక్తులచే కొలవబడుతుంది. విద్యా సంపద కలగాలని నవరాత్రుల సందర్భంగా సరస్వతి దేవిని కొలుస్తారు.

**లలితా మాత:**బండా సురుని సంహరించిన శక్తిగా శ్రీ లలితా దేవి అమ్మవారిని కొలుస్తారు. బండ అంటే మొద్దు బారిన తనం. ఈ దేవిని పూజిస్తే మనిషిలో ఎలాంటి మొద్దు బారుడుతనం పోవడానికి శ్రీ లలితా దేవిని భక్తులు ఎంతగానో పూజిస్తారు.

**మహిషాసురమర్ధిని** శంభని శుంభసంహారిణి, మధుకైట బాణాశిని, బండ సురశి నాసిని.... ఆ పేర్లు రాక్షసత్వానికి చెందినవి. నిజానికి ఈ పేర్లతో రాక్షసులు ఎవరు లేరు. కానీ ఈ పేర్ల గుణాలు మాత్రం కొందరు మనుషుల్లో మాత్రం ఉంటాయి. వాటినే తామస రాజోగుణాలని అంటారు. వీటిని జయించడానికి మహిషాసుర మర్ధినిని ఎక్కువగా పూజిస్తారు.

**రాజరాజేశ్వరి:** ప్రాణకోటి రక్షణకు రాజరాజేశ్వరిగా అమ్మవారు ఉద్భవించారు. ఈ రూపంలో అమ్మవారిని కొలిస్తే అన్ని రకాల సకల సౌఖ్యాలతో పాటు ధన ప్రాప్తి ఎక్కువగా కలుగుతుందని నమ్మకం.

తొమ్మిది రోజులు...... నైవేద్యాలు....
తొలి రోజు - పొంగలి లేదా పులగం
రెండో రోజు - చిత్రన్నం, పులిహోర
మూడో రోజు - కొబ్బరి పాయసం, కొబ్బరి అన్నం
నాలుగో రోజు - చిల్లు లేని గారెలు, మినప సున్నుండలు
ఐదో రోజు - దద్దోజనం, పెరుగు గారెలు
ఆరో రోజు - కేసరి బాతు, పెసరపప్పు పునుగులు
ఏడో రోజు - శాకాన్నం, కూరగాయల పులుసు అన్నం
ఎనిమిదో రోజు - చక్కెర పొంగలి లేదా బెల్లం పాయసం
తొమ్మిదో రోజు - క్షీరాన్నం, పాల హల్వా.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ

# చైర్మన్‌గా ఎన్నికైన డాక్టర్ అడే క్రాంతి కుమార్‌ని ఘనసన్మానం




**నెరడిగొండ అక్టోబర్10(జనంసాక్షి):**డాక్టర్ క్రాంతి కుమార్ నాయకత్వంలో ఆదిలాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మరిన్ని సేవా కార్యక్రమాలు ముందుకు సాగాలని పిఆర్టియూ టిజి నాయకులు పేర్కొన్నారు. శనివారం జిల్లా అధ్యక్షులు ఆడే నూర్ సింగ్,ప్రధాన కార్యదర్శి నర్రా నవీన్ యాదవ్ కోశాధికారి ముజీబ్,అదిలాబాద్ అర్బన్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ నేరడిగొండ మండల ప్రధాన కార్యదర్శి అంబారావు,నార్నూర్ మండల అధ్యక్షుడు రాజకుమార్ కార్యవర్గ సభ్యులు గణేష్ , పరశురాం,బాపూజీ తదితర ప్రముఖులు పాల్గొని,డాక్టర్ క్రాంతి కుమార్‌ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.డాక్టర్ క్రాంతి కుమార్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తూ, సమాజ అభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు.డాక్టర్ అడే క్రాంతి కుమార్ గారి నాయకత్వంలో ఆదిలాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరారు.

# బొగ్గు బకెట్.. ఒక గొప్ప జ్ఞాపకం

## పూర్వం సింగరేణి కార్మికులు వినియోగించిన బొగ్గు బకెట్




**రామకృష్ణాపూర్, అక్టోబర్10(జనంసాక్షి):** ఒకప్పుడు సింగరేణి బొగ్గు గనుల్లో కార్మికుల జీవితంలో బొగ్గు బకెట్ కీలక పాత్ర పోషించేది. బొగ్గును మండించేందుకు ఉపయోగించే ఈ పరికరం అప్పటి కార్మికుల జీవనశైలికి, పని పరిస్థితులకు గుర్తుగా నిలుస్తోంది. ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో ఇలాంటి పాత పరికరాలు కనుమరుగవుతున్నాయి.ఒకప్పుడు ఇళ్లలో వంట చేసుకోవడానికి, చలికాలంలో వెచ్చదనం కోసం బొగ్గును వినియోగించేవారు. ఇందుకోసం ఇనుప బకెట్‌లో బొగ్గును మండించేవారు. ఈ క్రమంలో బొగ్గు బకెట్ ప్రతి ఇంట్లోనూ కనిపించేది. నేడు గ్యాస్ పొయ్యిలు, ఆధునిక వంట పరికరాలు అందుబాటులోకి రావడంతో దాని వినియోగం తగ్గిపోయింది. సింగరేణి ప్రాంతంలో బొగ్గు బకెట్ కేవలం ఓ పరికరం మాత్రమే కాదు, బొగ్గు పరిశ్రమతో ముడిపడిన పాతకాలపు జీవన విధానానికి ప్రతీక. అప్పటి రోజులను గుర్తుచేసే ఇలాంటి వస్తువులను భద్రపరిస్తే భవిష్యత్ తరాలకు చరిత్రను పరిచయం చేసినట్లవుతుంది.

# సృజన విద్యా నిలయంలో వైభవంగా బతుకమ్మ సంబరాలు



**కుంటాల, అక్టోబర్ 10(జనం సాక్షి ):** నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని సృజన విద్యా నిలయం పాఠశాలలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ కొత్తకాపు గంగన్న ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని,ఉపాధ్యాయులు,విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి సందడి చేశారు. రంగురంగుల ప్రకృతి సిద్ధమైన పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి పాఠశాల మైదానంలో ఉంచారు .గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజించి,అనంతరం మహిళా ఉపాధ్యాయులు, చిన్నారులు కలిసి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సాంప్రదాయ పాటలతో, చప్పట్లతో నృత్యాలు చేస్తూ అలరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొత్తకాపు గంగన్న మాట్లాడుతూ.. చదువుతో పాటు విద్యార్థులకు మన ప్రాంతీయ పండుగలు ,సంస్కృతిపై అవగాహన కల్పించడానికే ఈ సంబరాలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# నీటిని వృథా చేస్తే కఠిన చర్యలు తప్పవు

- కమలాపూర్ పెద్ద చెరువు 16 గ్రామాలకు తాగు నీరును అందిస్తుంది
- ఎలినినో ప్రభావాన్ని చూస్తూ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం సిగ్గుచేటు

**కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్**



**కమలాపూర్, అక్టోబర్ 10 (జనం సాక్షి ):-** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు నుండి గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా నీటిని వదులుతున్నారనే సమాచారంతో వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ పబ్బు సతీష్ తూమును పరిశీలించారు. ఈ సందర్భంగా పబ్బు సతీష్ మాట్లాడుతూ ఎలినినో ప్రభావం తో వర్షాలు లేక త్రాగు నీటికి సైతం ఇబ్బందులు ఉన్నాయని గమనించి పెద్ద చెరువు కి వచ్చిన నీటిని కాపాడుతున్నామని అన్నారు. ఈ పెద్ద చెరువు సుమారు 16 గ్రామాలకు తాగు,సాగు కు అందిస్తుందని తెలిపారు. అలాంటి ఈ పెద్ద చెరువు నుండి నీటిని వృధాగా వదలడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా అక్రమంగా నీటిని తూము నుండి వదిలితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం కోసం సంబంధిత శాఖ అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ దుశ్చర్య వల్ల రాబోయే వేసవికాలంలో త్రాగడానికి నీరు కూడా దొరకదని అన్నారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో తూముకు తాళం వేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగరాజు, మల్లారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పితృ అమావాస్య వేడుకలు

## చనిపోయిన పెద్దలను స్మరించుకున్న కుమారులు



**చెన్నారావుపేట, అక్టోబర్ 10 ( జనం సాక్షి):** మహాలయ అమావాస్య ( పితృ అమావాస్య )ను పురస్కరించుకొని స్వర్గస్తులైన తమ తల్లిదండ్రులను తమ కుమారులు గుర్తుచేసుకొని స్మరించుకున్నారు. శనివారం మండలంలోని ఉప్పరపల్లి, పాపయ్యపేట, అమీనాబాద్, జల్లి, చెన్నారావుపేట, కోనాపురం, లింగగిరి, లింగాపురం, ఖాదర్ పేట తదితర గ్రామాలలో పితృ అమావాస్యను పురస్కరించుకొని తమ ఇళ్లలో తమ తల్లిదండ్రుల ఆత్మకు శాంతి చేకూరాలని పూజారులకు బియ్యం పంపిణీ చేశారు. ఉదయమే తలంటు స్నానం చేసి పొడి దుస్తులు ధరించి పళ్లెంలో బియ్యాన్ని పోసి మోదుగాకు విస్తారులో పప్పు, చింతపండు, ఉప్పు, కారం, కూరగాయలు, రూపాయి నాణెం, కుంకుమ డబ్బా పట్టుకొని గ్రామాలలోని బ్రాహ్మణుల ఇంటి వద్దకు అలాగే శ్రీ సిద్దేశ్వర ఆలయం, రామలింగేశ్వర ఆలయాల వద్దకు వెళ్లి వాటిని వారికి అప్పగించారు.

## సమ్మి గౌడ్ పరామర్శ

# బియ్యం ఆర్థిక సాయం అందజేత



**కేసముద్రం అక్టోబర్ 10 (జనం సాక్షి):** ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు కేసముద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మి గౌడ్.మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య నగర్ కాలనీకి చెందిన వృద్ధుడు కొమ్ము సాయిలు మరణించగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సాయిలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ వల్లందాసు ఉమారవి,మాదిగ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పోలేపాక ఉప్పలయ్య,మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్,కీర్తి సురేందర్, మాసాడి శ్రీనివాస్, కత్తెరసాల శ్రీనివాస్,చిట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల తప్పిదాలకు బాధ్యత వహిస్తూ

## జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి -అజయ్ రెడ్డి



**చిట్యాల, అక్టోబర్ 10(జనం సాక్షి):** సర్ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో చోటుచేసుకుంటున్నట్లు ఆరోపణలు ఎదురవుతున్న ఓట్ల తప్పిదాలపై కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యత వహించాలని యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి యార డిమాండ్ చేశారు. ఓటరు జాబితాలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా, అనర్హుల పేర్లు చేరకుండా ఎన్నికల సంఘం పారదర్శకమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడికి తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించడం ఎన్నికల సంఘం బాధ్యత అని అజయ్ రెడ్డి యార పేర్కొన్నారు. ఓటరు జాబితాలో తప్పిదాలు జరిగితే వాటిని తక్షణమే సరిదిద్ది, బాధిత ఓటర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఓటరు జాబితాలో తప్పిదాలకు బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నకు ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. నా×= ప్రక్రియలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని నిర్ధారణ అయితే, వాటికి బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని అజయ్ రెడ్డి డిమాండ్ చేశారు.ఓటర్ల హక్కుల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావుండకూడదని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సమగ్ర సమీక్ష చేపట్టి తప్పిదాలను సరిదిద్దాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం నిలబెట్టేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే

## నిర్మల్‌లో ఇండియా కూటమి భారీ నిరసన ర్యాలీ




**నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 10,(జనంసాక్షి ):** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో శనివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మినీ ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం కార్యాలయం ఎదుట రహదారిపై బైఠాయించి కేంద్ర ఎన్నికల సంఘం, బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళనతో రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నిరసనలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, ఖానాపూర్ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కూచాడి శ్రీహరిరావు, ఇంద్రకరణ్ రెడ్డి,ఇండియా కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, ఈ వ్యవహారంలో జ్ఞానేశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎందుకు మద్దతు తెలుపుతున్నారని ప్రశ్నించారు. ఎన్నికల వ్యవస్థను పరిరక్షించేందుకు ప్రతిపక్షాలు పోరాటం కొనసాగిస్తాయని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, సీఈసీ రాజీనామా చేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విట్టల్ రెడ్డి, నిర్మల్ మునిసిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి,ఎంబడి రాజేశ్వర్,ఇండియా కూటమి నాయకులు,సిపిఐ ఎంల్ జిల్లా కార్యదర్శి, కట్ట రాజన్న, కే. లక్ష్మి, హరిత, విలాస్,బొమ్మేన సురేష్,నంది రామయ్య,అర్జుమాంద్ అలీ, సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది, ఆనంద్ రావు పాటిల్,,సమర సింహ రెడ్డి, ,ఆకుల హరీష్, జునైద్, సర్పంచులు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామప్ప "కామేశ్వరాలయ" పునర్నిర్మాణానికి కీలక ముందడుగు

- భూగర్భ పటిష్టతపై సాంకేతిక పరిశోధనలు
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన నిపుణుల బృందం
- ఇప్పటికే రూ. 2.89 కోట్లతో పునాది పనులు పూర్తి
- రూ. 6.89 కోట్లతో పై నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ





**వెంకటాపూర్(రామప్ప), అక్టోబర్ 10 (జనం సాక్షి):-** ప్రపంచ వారసత్వ ప్రదేశమైన పాలంపేటలోని రామప్ప దేవాలయ సముదాయంలో శిథిలావస్థలో ఉన్న కామేశ్వరాలయ పునర్నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. ఇందులో భాగంగా హైదరాబాద్ సర్కిల్ కు చెందిన భారత పురావస్తు శాఖ సాంకేతిక బృందం, హైదరాబాద్‌కు చెందిన ఎంటీఎవ్ఎస్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎన్ఐటీ వరంగల్‌కు చెందిన ప్రముఖ విశ్రాంత భూ సాంకేతిక నిపుణులతో కూడిన బృందం శనివారం రామప్పకు చేరుకుని కామేశ్వరాలయ పునాది ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించింది. కామేశ్వరాలయానికి సంబంధించి తొలగించిన నిర్మాణ భాగాలను తిరిగి అమర్చేందుకు వీలుగా, ఇటీవల మెరుగుపరిచిన, స్థిరీకరించిన పునాది ప్రాంత భూగర్భ పరిస్థితులను అంచనా వేయడానికి ఈ బృందం భూ సాంకేతిక పరిశోధనలు నిర్వహించింది. ఇందులో భాగంగా భారత ప్రమాణాల సంస్థ నియమాల ప్రకారం 1888 మరియు 2720 నిబంధనల మేరకు భూమి బరువును మోసే సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు పలకల ద్వారా భార పరీక్షలు నిర్వహించడంతో పాటు, నిర్దేశిత ప్రాంతాల నుండి కదలిక లేని మట్టి నమూనాలను సేకరించారు. ఈ పరిశోధనల ద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా పై కట్టడ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇప్పటికే భారత పురావస్తు శాఖ రూ. 2.89 కోట్ల వ్యయంతో ఈ ఆలయ పునాది పనులను విజయవంతంగా పూర్తి చేసింది. తదుపరి దశలో కామేశ్వరాలయం పై కట్టడాన్ని తిరిగి నిర్మించడానికి రూ. 6.89 కోట్ల విలువైన టెండర్ల ఆమోద ప్రక్రియ ప్రస్తుతం పరిశీలనలో ఉందని, టెండర్లు ఖరారు కాగానే పునర్నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని పురావస్తు శాఖ వర్గాలు తెలిపాయి.

# భక్తి పారవశ్యంలో నందిగుండం దుర్గమ్మ సన్నిధి



**నిర్మల్ బ్యూరో , అక్టోబరు 10,(జనంసాక్షి ):** పట్టణంలోని నందిగుండం దుర్గామాత ఆలయం శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతోంది. అమ్మవారి సన్నిధిలో భక్తిభావం వెల్లివిరుస్తుండగా, ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటున్నాయి. దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**తొమ్మిది రోజులు.. తొమ్మిది రూపాలు**

శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవిని రోజుకో ప్రత్యేక రూపంలో అలంకరించి పూజించనున్నారు. ఆలయ ధర్మకర్తలు లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి, కొండాజీ వెంకటాచారి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజూ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోనున్నారు.

**కాలినడకన వచ్చి మొక్కులు**

నిర్మల్ పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు నందిగుండం కనకదుర్గమ్మ ఆలయానికి తరలివస్తుంటారు. కొందరు భక్తులు కాలినడకన చేరుకుని, డప్పుల మోతలు, నృత్యాల నడుమ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. భవానీ మాలధారులు సైతం నియమనిష్టలతో పూజలు నిర్వహిస్తూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ప్రార్థిస్తారు.

**సుఖసంతోషాలు కలగాలని ప్రార్థనలు**

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు కోరుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆలయానికి చేరుకుని పూజలు, అర్చనల్లో పాల్గొంటూ తమ భక్తిని చాటుకుంటున్నారు. భక్తి, విశ్వాసం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే శరన్నవరాత్రి ఉత్సవాలతో నందిగుండం ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా కళకళలాడనుంది.

# ఎన్ఎస్ఎస్ అంటే ప్రజలకు సేవ చేయడం

## ఎన్ఎస్ఎస్ మహబూబాద్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిల్ కుమార్



**నెలకుదురు/ తొర్రూరు అక్టోబర్ 10 (జనం సాక్షి):** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల ప్రత్యేక శిబిరం కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ శ్రీ పొక్కుల సదానందం అధ్యక్షతన ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు దేశంలో యువత మొత్తం అత్యంత స్తబ్దతగా ఉందని దాని కారణం యువత అంతా సెల్ఫోన్ , డ్రగ్స్‌కు అడిక్ట్ కావడమే అని, అటువంటి వారిని గుర్తించి వారిని మంచి మార్గంలో పయనించే విధంగా చేయడమే ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ లక్ష్యంగా ముందుకెళ్లాలని అప్పుడే దేశ యువత దేశాభివృద్ధికి పాలుపంచుకునే అవకాశం ఉంటుందని సూచించారు. ఎన్ఎస్ఎస్ అనేది గొప్ప ఆశయంతో మన దేశంలో ప్రారంభించబడినది అని దాని ఆశయాలు మారుమూల గ్రామానికి కూడా చేరినప్పుడే గ్రామ వికాసం ఏర్పడి యువత శక్తి దేశానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అసలు ఎందుకు మన ఎన్ఎస్ఎస్ లో చేరుతున్నశీ అంటే మనకోసం కాకుండా ప్రజల కోసం సేవ చేయాలన్నారు.ప్రతి వాలంటీర్ ఒక నాయకుడిగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని ఎన్ఎస్ఎస్ ఇలాంటివి ఏర్పాటు చేయడం సంతోషదాయకమని విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కృషి మరవలేనిదని ఎన్ఎస్ఎస్ లో పనిచేసిన ప్రతి ఒక్కరు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుటకు ఈ క్యాంపులు దోహదపడతాయని ఇందులో పాల్గొనే వారందరికీ అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి చొప్పరి శ్రీనివాస్ ఈ వారం రోజుల్లో వాలంటీర్లు చేసేటువంటి కార్యక్రమాలను తెలియజేశారు. సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీ ర్ మురళి కార్యక్రమంలో ఆలపించిన గీతాలు అలరించాయి. ఇంకా ఈ కార్యక్రమంలో ఫస్ట్ వార్డ్ కౌన్సిలర్ ధూపటి స్పందన వినయ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకటి వెంకటేశ్వర్లు గ్రామం పెద్దలు గట్ల శ్రీపాల్ రెడ్డి బుర్ర గోవర్ధన్ కళాశాల అధ్యాపకులు పి సురేందర్, బి శ్రీను, ఎం సృజన మరియు 50 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి బతుకమ్మ వేడుకలు



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 10 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంతోపాటు,మండలంలోని అన్ని గ్రామాల్లో మహాలయ అమావాస్య సందర్భంగా తొలి బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణా రాష్ట్రములోని ఆశ్వయుజ మాస శుద్ధ అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరి) పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి ఒక రోజు ముందు వస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్రపండుగగా నిర్వహి స్తున్నారు.ఈ పండుగసంబరాలు తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ బతుకమ్మ పండుగ రోజు మగవారు తంగేడు, గూనుగు, మొదలగు పూలు ఇంటి వద్ద కు తీసుకు వస్తారు. మహిళలు ఆ పూలతో రంగు రంగుల బతుకమ్మలు పేర్చి సాయంత్రం వేళలో మహిళలందరూ కలిసి దేవాలయాల్లో, చెరువు గట్ల పైన బతుకమ్మలను ఉంచి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఘనంగా సంబరాలు జరుపుకుం టారు. అనంత రం బతుకమ్మలను గుడి ఆవరణలో గాని, నీటిలో గాని వేస్తారు. బతుకమ్మ పండుగ మాత్రం తెలంగా ణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగని, ఈ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రతీకఅని పెద్దలు చెబుతారు. ఏది ఏమైనా గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణ కేంద్రం తో పాటు,మండలంలోని ఆయా గ్రామపంచాయ తీల పరిధిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, బతుకమ్మ ఆడే స్థలాల వద్ద ప్రత్యేకంగా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి మహిళలకు ఎలాం టి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. బతుకమ్మ వేడుకలు శాంతియుతంగా జరిగేందు కు, మహిళా రక్షణ కోసం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యుత్ అధికారులు విద్యుత్ అంతరాయం కలగకుండా తాగు చర్యలు తీసుకున్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల దత్తత గ్రామం

## బోడ రామన్న గూడెం ప్రజలకు పుస్తకాలు మరియు బట్టల పంపిణీ




**ములుగు ప్రతినిధి, అక్టోబర్10(జనం సాక్షి):**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగు దత్తత ప్రాంతమైన సర్వాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బోడ రామన్నగూడెం ప్రజలకు మరియు విద్యార్థులకు కళాశాల ఐ.క్యు.ఏ.సి.ఆధ్వర్యంలో మూడవ విడతగా పుస్తకాలు మరియు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కే మల్లేశంపేర్కొన్నారు. కళాశాల ఐ.క్యు.ఏ.సి. కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కవిత ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో గల 30 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి పది చొప్పున 300 నోటు పుస్తకాలను, పెన్నులు, పెన్సిల్లు మరియు బట్టలను పంపిణీ చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవా భావం అనేది విశ్వ మానవాళికి తోడ్పడుతుందని దాని పట్ల అందరూ కంకణబద్ధులై ఉండాలని తెలిపారు. ప్రోగ్రాం కన్వీనర్ ఎస్ కవిత మాట్లాడుతూ గతంలో బోడ రామన్నగూడెం ప్రజలకు మొదటి విడతగా వారికి కావలసిన కనీస అవసరాలను అందించడం జరిగింది. అదేవిధంగా రెండో విడతలో వారికి బట్టలు పంపిణీ చేయడం జరిగింది. దీనికై కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు అందించిన తోడ్పాటు ప్రశంసనియమని తెలిపారు.బోడె రామన్నగూడెం ప్రాంత వాసులు దాదాపు అందరూ చత్తీస్గడ్ నుండి వలస వచ్చి ఈ ప్రాంతంలో నివసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతవాసులు విద్యావంతులు అయినప్పుడే వారి ఆర్థిక స్థితిగతులతో పాటు సామాజిక మమేకం సాధ్యపడుతుందని తెలిపారు. తమ కళాశాల సామాజిక సేవలో అంతర్భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బోడ రామన్నగూడెం ప్రాంత వాసులు లింగమూర్తి, సోడే, కోడియాల్,బడియాల్ మొదలగు వారు వీటిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి. బాలయ్య,సిహెచ్ భాస్కర్,ఎస్.కవిత, కే. సరిత, బి.జగదీష్,అనిల్ కుమార్,పి ఉదయశ్రీ, పి.విజేత,జే.శంకర్,తేజోవత్ శ్రీను, అమ్మ రవి,ఎన్.సుమన్ మరియు పులి రాంచందర్ ఇతర అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై దాడి ముగ్గురిపై కేసు నమోదు

**చిట్యాల, అక్టోబర్ 10(జనం సాక్షి):** శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు చిట్యాల సబ్–ఇన్‌స్పెక్టర్ పోచంపల్లి సతీష్ తెలిపారు.చిట్యాల సెంటర్‌లో ఘర్షణ జరుగుతోందంటూ 'డైల్ 112' ద్వారా సమాచారం అందడంతో, బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ మారబోయిన మహేష్ అర్ధరాత్రి ఘటనా స్థలానికి చేరుకుని గొడవను ఆపడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో అక్కడున్న తుమ్మల గణేష్, చిలువేరి దేవ, మదాసు సాయినాథ్ అనే వ్యక్తులు కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగిస్తూ ఆయనపై భౌతిక దాడికి పాల్పడ్డారు. గాయపడిన కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులు ముగ్గురిపై చిట్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై వెల్లడించారు. ప్రజా రక్షణ కోసం నిరంతరం శ్రమించే పోలీస్ సిబ్బందిపై దాడులకు పాల్పడినా, విధులకు ఆటంకం కలిగించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్సై సతీష్ హెచ్చరించారు.

## మరిపెడ మండలంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**మరిపెడ , అక్టోబర్ 10(జనం సాక్షి ):** మరిపెడ మండల వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను శనివారం మహిళలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది, సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం మహిళలు చిన్నారులు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. పూల పండుగ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. మండల కేంద్రంలో గల సీతారామాంజనేయ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎంగిలిపూల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను భక్తిభావంతో నిర్వహించారు. అనంతరం శోభాయాత్రగా తరలివెళ్లి బతుకమ్మలను చెరువు నిమజ్జనం చేశారు.

## గర్మీ జెండా పండుగ వేడుకలలో పాల్గొన్న మాజీ సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్



**పర్వతగిరి అక్టోబర్ 10 (జనం సాక్షి)**పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన దర్గా పూజారి ఎం.డి. యాకుబ్ పాషా గారి నివాసంలో నేడు నిర్వహించిన గర్మీ జెండా పండుగకు ఎం. మనోజ్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా యాకుబ్ పాషా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆయన పండుగలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కో- ఆప్షన్ సభ్యులు ఎం.డి షబ్బీర్ పాషా,బసిమియా ఇస్మల్ , సముద్రల వెంకటేశ్వర్లు, బోలె జడల కృష్ణ , పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా బతుకమ్మ పండుగ ప్రారంభం



**పెద్దవంగర అక్టోబర్ 10(జనం సాక్షి )** బతుకమ్మ పండుగ వేడుకలు శనివారం మండల వ్యాప్తంగా బతుకమ్మ పండుగ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మల మహిళలు తిరుక్క పూలతోని బతుకమ్మను పేర్చి చెరువుగట్టు వద్దకు బతుకమ్మలన్నీ చేర్చి ఆటపాటలతోనే బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చిట్యాల విద్యార్థి ఎంపిక



**చిట్యాల, అక్టోబర్ 10(జనం సాక్షి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-14 ట్రయాథ్లాన్ అథ్లెటిక్స్ పోటీలకు చిట్యాల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బానోత్ శ్రీధర్ ఎంపికయ్యాడు. జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి అర్హత సాధించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎంఈఓ కొడపాక రఘుపతి, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ రాణించి జాతీయ పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

## చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

### పున్నం ఎల్లయ్య మృతి పట్ల సంతాపం.. మురళి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన మిత్రులు



**పర్వతగిరి, అక్టోబర్ 10: (జనం సాక్షి)** ఎన్‌టీవీ రిపోర్టర్ పున్నం మురళి తండ్రి పున్నం ఎల్లయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన చిన్ననాటి స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు. మురళి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. కుటుంబానికి తమ వంతు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందించారు. చిన్ననాటి నుంచి స్నేహబంధంతో మెలిగిన మిత్రులు కష్టసమయంలో అండగా నిలవడం పలువురి ప్రశంసలు అందుకుంది. ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి చేయూత అందించడం ద్వారా స్నేహబంధం విలువను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: కొల్లూరి వెంకటేశ్వర్లు, దద్దు వెంకన్న, కత్తుల శ్రీనివాస్, గద్దల నాగరాజు, సల్ల సంతోష్, మురహరి సతీష్, బండారి క్రాంతి, కొల్లూరి రాజు, ఇట్టబోయిన రాజు, తిరుమల, సంభరాజు, వడ్డే నాగరాజు తదితరులు పున్నం ఎల్లయ్య మృతి పట్ల స్నేహితులు సంతాపం వ్యక్తం చేస్తూ, మురళి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**చెన్నారావుపేట, అక్టోబర్ 10 ( జనం సాక్షి):** కనకదుర్గమ్మ అమ్మవారికి మగ్దంపురం గ్రామంలో 11 వ వార్డు కౌన్సిలర్ చీకటి స్వరూప ఓదయ్య గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మగ్దంపురం గ్రామంలో గత 150 సంవత్సరాల క్రితం గ్రామ పెద్దలు, పూర్వీకులు సమిష్టిగా గ్రామ పరిధిలో కనకదుర్గమ్మ అమ్మవారిని ప్రతిష్టాపించడం జరిగింది. గత కొద్ది సంవత్సరాలుగా అమ్మవారి విగ్రహం కనపడకుండా పోయింది. శనివారం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని స్థలాన్ని చదును చేస్తుండగా కనకదుర్గా మాత అమ్మవారి విగ్రహం బయటపడింది. వెంటనే వేద పండితులు గోవర్ధన శ్రీనివాసచార్యులు, గ్రామ కుల పెద్దల ఆధ్వర్యంలో కనకదుర్గా మాత అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. రానున్న రెండు సంవత్సరాల లోపు కనక దుర్గామాత అమ్మవారిని పున: ప్రతిష్టాపించుకొని భక్తిశ్రద్ధలతో గ్రామస్తులంతా కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, కోల రవి, మామిడాల కుమారస్వామి, కోడూరి స్వామి, కోల భాస్కర్, కొమ్మ బాల కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్



**చెన్నారావుపేట, అక్టోబర్ 10 ( జనం సాక్షి):** గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి యువకులు సమన్వయంతో కృషి చేయాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ సొసైటీ డైరెక్టర్ కేతిడి వీరారెడ్డిల సమక్షంలో మండలంలోని జల్లి, అమృ తండా, ధర్మ తండా గ్రామాల్లో యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నికలను నిర్వహించారు. జల్లి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా వంగపండ్ల చిన్న రాజు, ఉపాధ్యక్షులుగా జక్క రవి, అంగోతు శ్రీపాల్, ప్రధాన కార్యదర్శిగా సింగారపు ప్రదీప్ కుమార్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా మెండె విజేందర్, అమృ తండా గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బోడ సాగర్, ఉపాధ్యక్షులుగా జాటోతు బన్నీ, బానోత్ సాగర్,ప్రధాన కార్యదర్శిగా బానోత్ సాయి కుమార్ ,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా బోడ సాగర్, బానోత్ గణేష్,ధర్మ తండా గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బాదావత్ వీరన్న, ఉపాధ్యక్షులుగా భూక్య శేఖర్, ప్రధాన కార్యదర్శిగా బాదావత్ కిరణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా భూక్య సంతోష్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రానున్న రోజుల్లో యువత రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ రవి, గ్రామపార్టీ అధ్యక్షులు బాదావత్ బాలు, శంకర్ నాయక్, సొసైటీ డైరెక్టర్ అంబాల రవి, కుర్ర బాబు, ఇండ్ల సునీల్, భాస్కర్ నాయక్, అంబాల దాన్ శ్రీను, గాదె కర్ణాకర్, వీరన్న నాయక్, రాజు, రమేష్, శ్రీనివాస్, నాంపల్లి రవీందర్, యాట శ్రీను, జరుపుల ప్రవీణ్, కిషన్ నాయక్, చీకటి రాజశేఖర్, రవి, పాల్గొన్నారు.

## గ్రామీణ తపాలా ఉద్యోగులది వసుధైక కుటుంబం

### ఏఐజీడీఎస్ యు జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు



**గోవిందరావుపేట అక్టోబర్10 (జనం సాక్షి) :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామీణ తపాలా ఉద్యోగి సాధిక్ పాషా కుటుంబానికి హనుమకొండ జీడీఎస్ కోఆపరేటివ్ సొసైటీ తరపున రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఉద్యోగి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు సొసైటీ అధ్యక్షుడు, అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు తెలిపారు. హనుమకొండ పోస్టల్ డివిజన్ పరిధిలోని పస్రా సబ్ పోస్టాఫీస్‌లో గ్రామీణ తపాలా ఉద్యోగిగా పనిచేస్తున్న సాధిక్ పాషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితిని గుర్తించిన హనుమకొండ జీడీఎస్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు కుటుంబానికి సహాయం అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం పస్రా సబ్ పోస్టాఫీస్‌లో పోస్టల్ సిబ్బంది సమక్షంలో సాధిక్ పాషా భార్య ఖైరున్నిసా బేగంకు రూ.50 వేల చెక్కును బొద్దున వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తపాలా ఉద్యోగులది వసుధైక కుటుంబమని, ఒక ఉద్యోగి కుటుంబానికి కష్టకాలం ఎదురైనప్పుడు తోటి ఉద్యోగులు అండగా నిలవడం తమ బాధ్యతని పేర్కొన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల కుటుంబాలకు అవసరమైన సమయంలో తోడ్పాటు అందించాలనే లక్ష్యంతోనే హనుమకొండ జీడీఎస్ కోఆపరేటివ్ సొసైటీ పనిచేస్తోందని తెలిపారు. ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, కష్ట సమయంలో వారికి అండగా ఉన్నామనే ధైర్యాన్ని అందించడం ఈ సహాయం ఉద్దేశమని పేర్కొన్నారు. డివిజన్ లోని ప్రతి ఒక్కరూ కోపరేటివ్ సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ పెరుమాండ్ల తిరుపతి, పస్రా సబ్ పోస్టుమాస్టర్ బి.రమేష్, పోస్ట్ మాన్ సయ్యద్ వహీద్, బి పి యంలు, సందీప్ రెడ్డి, అజీజ్ పాష , వెంకన్న, రాజ్ కుమార్,అశోక్, శ్రీలత, విజయశ్రీ, సాంబయ్య, రాహుల్,మహేష్, తరుణ్, స్వరుణ్, ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

## పరకాలను జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ అర్ధనగ్న ర్యాలీ

### పరకాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో అర్ధనగ్న ర్యాలీ. కేసీఆర్, చల్లా ధర్మారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన నాయకులు



**పరకాల, అక్టోబర్ 10, (జనంసాక్షి):** అమరవీరుల గడ్డ పరకాలను జిల్లా కేంద్రంగా ప్రకటించకపోవడాన్ని నిరసిస్తూ శనివారం పరకాల పట్టణంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో అర్ధనగ్న ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల మీదుగా అమరవీరుల స్థూపం ఉన్న అమరధామం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు 'కేసీఆర్ డౌన్ డౌన్', 'చల్లా ధర్మారెడ్డి డౌన్ డౌన్', 'పరకాలకు జిల్లా హోదా కావాలి' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బీజేపీ నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో అత్యధిక త్యాగాలు చేసిన ప్రాంతం పరకాల అని, అలాంటి ప్రాంతాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. జిల్లాల పునర్విభజన సమయంలో పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కూడా పరకాల జిల్లా కోసం ఏనాడూ గళం విప్పలేదని విమర్శించారు. తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలను నెరవేర్చేలా పరకాలను జిల్లాగా ప్రకటించే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు, కార్యకర్తలు, యువ మోర్చా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయ తెలంగాణ వరంగల్ డెయిరీ
# హన్మకొండ జిల్లా అభివృద్ధికి రూ.1.85 కోట్ల నిధులు మంజూరు

- వినియోగదారులకు నాణ్యమైన పాలు, పాల పదార్థాల సరఫరాకు చర్యలు
- జి. ధనరాజ్, ఉపసంచాలకులు, తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 10 (జనం సాక్షి)** :వరంగల్ పాల పరిధిలోని విజయ తెలంగాణ డెయిరీ అభివృద్ధి, మరమ్మతులు మరియు మౌలిక వసతుల మెరుగుదల కోసం తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య. మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి ఐఏఎస్ ఆదేశాల అనుసారంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చహత్ బాజ్ పాయి కీ నివేదిక ఇవ్వడం జరిగింది. హనుమకొండ జిల్లా కలెక్టర్ చహత్ బజ్ పాయి రూ.1.85 కోట్ల నిధుల మంజూరూకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. మొదటి విడత గా రూ.89.50 లక్షలు నిధులు మంజూరు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చారు.విజయ తెలంగాణ డెయిరీని ఆధునీకరించి, మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు, పాడి రైతులకు మరియు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుంది. విజయ తెలంగాణ డెయిరీ అభివృద్ధి, ఆధునీకరణ పనుల దృష్ట్యా విజయ తెలంగాణ డెయిరీ ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా లోని వరంగల్ డెయిరీలో ప్యాకింగ్ కార్యకలాపాలను ఈనెల 10 నుండి తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుంది. అయినప్పటికీ, వినియోగదారులకు పాలు మరియు పాల పదార్థాలు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా, మెగా డెయిరీ, రావిర్యాల నుండి పాలు మరియు పాల పదార్థాలను దిగుమతి చేసి, గ్రేటర్ వరంగల్ పరిధిలోని వినియోగదారులకు అందుబాటులో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాము. ఈ నేపథ్యంలో పాల పంపిణీదారులు, ఏజెంట్లు, విక్రయదారులు, వినియోగదారులు మరియు పాడి రైతులు సహకరించి, విజయ తెలంగాణ డెయిరీ అభివృద్ధి కార్యక్రమాలకు విజయవంతం కావడానికి తోడ్పడాలని అధికారులు కోరుతున్నారు.జిల్లా కలెక్టర్ మరియు జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారంతో డెయిరీ అభివృద్ధి, పాడి రైతుల ప్రయోజనాల పరిరక్షణ, వినియోగదారులకు నాణ్యమైన పాల ఉత్పత్తుల సరఫరా మరియు సంస్థ అభివృద్ధికి అవసరమైన చర్యలు కొనసాగుతాయని జి. ధనరాజ్, ఉపసంచాలకులు, వరంగల్ పాల పరిధి తెలిపారు.

# కేసీఆర్‌పై అవమానకర చర్యలు కాంగ్రెస్ పతనానికి నాంది

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- కాంగ్రెస్ పాలనలో ప్రజా సమస్యల రాజ్యం: చల్లా ధర్మారెడ్డి

హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 10 (జనం సాక్షి) :తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల పాలనలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ జిల్లాల ఏర్పాటు దశాబ్ది సందర్భంగా శనివారం హనుమకొండలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందని చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం, 33 జిల్లాలను ఏర్పాటు చేయడం, ప్రతి జిల్లాకు కలెక్టరేట్ల నిర్మాణం చేపట్టడం ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. రైతుబంధు, రైతుబీమా, నాణ్యమైన విద్యుత్ సరఫరా వంటి పథకాలతో రైతాంగానికి భరోసా కల్పించారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోశారని పేర్కొన్నారు. తెలంగాణ కోసం



జీవితాన్ని అంకితం చేసి, రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేసిన కేసీఆర్ పట్ల కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరును చల్లా ధర్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయడం, రంపాలతో కోసే విధంగా ప్రదర్శనలు నిర్వహించడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. తెలంగాణ సాధకుడిని అవమానించడం ద్వారా కాంగ్రెస్ నాయకులు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేష్, తాటికొండ రాజయ్య, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తదితర నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# దాండియా, బతుకమ్మ వేడుకలకు ఇతర మతస్తులను అనుమతించకూడదు

### హిందూ సంప్రదాయాలను కాపాడాలి: హిందూ వాహిని రాష్ట్ర కోఆర్డినేటర్ రూపిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి




దేవీ నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో హిందూ వాహిని రాష్ట్ర కోఆర్డినేటర్ రూపిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే దాండియా ఈవెంట్లు, బతుకమ్మ వేడుకలను హిందూ సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా నిర్వహించాలని కోరారు.దాండియా ఈవెంట్లు, బతుకమ్మ కార్యక్రమాలకు ఇతర మతస్తులను అనుమతించకూడదని, నిర్వాహకులు ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. హిందూ పండుగల పవిత్రతను, సంప్రదాయాలను కాపాడే విధంగా ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు.మహిళల భద్రతకు నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. దాండియా ఈవెంట్ల వద్ద తమ కార్యకర్తలు హాజరై కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని తెలిపారు.అనంతరం దేవీ నవరాత్రి ఉత్సవ సమితి అధ్యక్షులు సౌమిత్రి లక్ష్మీనాచార్యులు మాట్లాడుతూ, పూలను సైతం దైవస్వరూపంగా భావించి పూజించే గొప్ప సంప్రదాయం హిందూ ధర్మానికి ఉందని అన్నారు. నవరాత్రి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్ శర్మ,కొమ్ము పవన్ కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

- పరకాలలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి
- గునుగు, తంగేడు పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించారు



**పరకాల, అక్టోబర్ 10, (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతికి, ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు పరకాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. నేడు ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు ఔషధ గుణాలున్న తంగేడు, గునుగు, బంతి వంటి రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను కొలిచారు.బతుకమ్మ అంటే 'బతుకునిచ్చే తల్లి' అని అర్థమని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, కుటుంబం సంతోషంగా ఉండాలని, యువతులు మంచి భర్త రావాలని కోరుతూ 9 రోజుల పాటు ఈ పూల పండుగను తెలంగాణ ఆడబిడ్డలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని మహిళలు తెలిపారు. స్థానిక పశువుల సంత మైదానంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని బతుకమ్మ పాటలతో ఉత్సాహంగా కోలాటాలు వేస్తూ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట, అక్టోబర్ 10( జనం సాక్షి):** మృతుడి కుటుంబానికి చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి ఆర్థిక సహాయంగా బియ్యాన్ని పంపిణీ చేశారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన బొంత సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి 50 కిలోల బియ్యాన్ని పంపించారు. సొసైటీ డైరెక్టర్ జున్నుతుల మహేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, వారికి బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బొంత రాజు, బొంత కొమురయ్య, ఉప్పునూతుల రాజు, సిద్ధ క్రాంతి, ననుమాస శ్రీకాంత్, గుంజె అశోక్, తడక రాజాగౌడ్, ఎదురబోయిన చిరు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ప్రారంభం



**చెన్నారావుపేట, అక్టోబర్ 10 ( జనం సాక్షి):** గ్రామాల్లో తొమ్మిది రోజులపాటు అత్యంత వైభోపేతంగా నిర్వహించే బతుకమ్మ సంబరాలు మొదటి రోజు శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు, యువతులు, చిన్నారులు ఉదయాన్నే లేచి తీరొక్క పూలను సేకరించి అందమైన బతుకమ్మలను పేర్చి సాయంత్రం వేళలో సమీపంలోని పోచమ్మ, హనుమాన్, శివాలయాల వద్దకు వెళ్లి బతుకమ్మ పాటలను పాడుతూ ఆటలు ఆడారు. దీంతో గ్రామాల్లో ఎటు చూసినా ఎంగిలిపూల బతుకమ్మ సందడి కనిపించింది. అలాగే గ్రామాలలోని సర్పంచులు బతుకమ్మ వేడుకల వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లను చేయించారు.

### దేవేందర్ రావు సేవలు అమూల్యం

# వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**మాజీ ఎంపీపీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన ప్యాక్స్ చైర్మన్ అనిల్ రావు, సర్పంచ్ శంకర్**



**పర్వతగిరి, అక్టోబర్ 10: జనం సాక్షి** దివంగత కాంగ్రెస్ నాయకులు, పర్వతగిరి మాజీ ఎంపీపీ వర్దినేని దేవేందర్ రావు గారి వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. పర్వతగిరి మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ పంప్ చౌరస్తాలో ఉన్న దేవేందర్ రావు విగ్రహానికి పర్వతగిరి ప్యాక్స్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి సర్పంచ్ చిదురు శంకర్ పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పర్వతగిరి మండల అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పేద మధ్యతరగతి సాధారణ బడుగు వర్గాలకు ఆరాధ్య నేత మాజీ ఎంపీపీ వర్దినేని దేవేందర్ రావు చేసిన సేవలు అనితరసాధ్యమని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన నిరంతరం తపించేవారని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నివాళి కార్యక్రమంలో పర్వతగిరి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నరెడ్ల సంతోష్, కల్లేద గ్రామ పార్టీ అధ్యక్షులు మాసాడి రాజేశ్వరరావు,ప్యాక్స్ డైరెక్టర్ నరెడ్ల సూరయ్య,ఐనవోలు దేవస్థాన డైరెక్టర్ దారం పూర్ణచందర్,మాజీ ఏఎంసీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, పూర్వ టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్,మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్ధన్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు చింతపట్ల అజయ్ రావు, మార్కండేయ,చింతకుంట్ల మల్లికార్జున్,పోకల శంకర్,కల్లెడ పోస్ట్ మాస్టర్ రాజు,కొండా వెంకటేశ్వర్లు తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.

## ఘనంగా బుగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**హాజరైన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు**



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 10 ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ఆలయ ఈవో బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో స్వామి వారి వార కళ్యాణము వేదమంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. కళ్యాణంలో వివిధగ్రామాల నుండి పట్టణాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు తీసుకు న్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ రాజేందర్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణ పల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగా చార్యులు, కృష్ణమాచార్యులు, ఆదిత్య, ఆలయ సిబ్బంది, అన్న ప్రసాద దాతలు, భక్తులు పాల్గొ న్నారు.

## క్రీడా దుస్తులు పంపిణీ చేసిన చైర్మన్ గద్దె అనిల్ కుమార్

**రాష్ట్ర స్థాయికి ఎంపికైన షూటింగ్ బాల్ క్రీడాకారులు**



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 10 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శ్రీవాణి గురు కులంలో జరిగిన జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో సెలక్షనై రాష్ట్ర స్థాయికి పోతున్న క్రీడాకారులకు జనగామ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ గద్దె అనిల్ కుమార్ శనివారం క్రీడా దుస్తుల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జనగామ జిల్లా ఆర్టిఏ మెంబెర్ చిలువేరు అభి గౌడ్, అన్నెపు కుమార్, పిడిలు దేవుసింగ్, గోపాలకృష్ణ, యాదగిరి, సాంబరాజ్, నాయకులు జానీ బాబా, ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# 800 ఏళ్ల రామప్ప ఆలయానికి ఓపెన్‌కాస్ట్ ముప్పు!

- వెంకటాపూర్ గని తవ్వకాలపై శాస్త్రీయ అధ్యయనం చేయాలి
- బీఆర్ఎస్ నాయకుడు నరేంద్ర చారి డిమాండ్



**వెంకటాపూర్(రామప్ప ),అక్టోబర్ 10 (జనం సాక్షి):-** యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన 800 ఏళ్ల చరిత్ర కలిగిన రామప్ప దేవాలయానికి సమీపంలో ఉన్న వెంకటాపూర్ గ్రామ శివారులో ప్రతిపాదించిన ఓపెన్‌కాస్ట్ బొగ్గు తవ్వకాలతో ముప్పు పొంచి ఉందని బీఆర్ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ మునిగంటి నరేంద్ర చారి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.కాకతీయుల కాలంలో 13వ శతాబ్దంలో నిర్మించిన రామప్ప దేవాలయం యునెస్కో గుర్తింపు పొంది తెలంగాణకే గర్వకారణంగా నిలిచిందన్నారు. రామప్ప సమీపంలో ఓపెన్‌కాస్ట్ కోసం భారీ పేలుళ్లు జరిపితే వాటి ప్రకంపనలు, నేలలో మార్పులు, భూగర్భ జలాలపై ప్రభావం పడి దేవాలయ భద్రతకు, చారిత్రక రామప్ప చెరువుకు, పరిసర పర్యావరణానికి, పర్యాటక రంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. రామప్ప ఆలయానికి, చెరువుకు హాని కలిగించే ఓపెన్‌కాస్ట్ ప్రతిపాదనను పునఃపరిశీలించాలని, పేలుళ్ల ప్రకంపనలు, భూగర్భ జలాల మార్పులపై స్వతంత్ర నిపుణుల కమిటీతో సమగ్ర అధ్యయనం చేయించాలని, పర్యావరణ ప్రభావ నివేదికను,వారసత్వ కట్టడాల భద్రతకు సంబంధించిన వివరాలను ప్రజలకు వెల్లడించాలని, యునెస్కో నిబంధనలు, నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని,ఒకవేళ హాని ఉందని తేలితే తవ్వకాలను నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని కోరారు.బొగ్గు తవ్వకాల ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాల కంటే చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణే ముఖ్యమని, ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతుల్లో తీవ్రస్థాయిలో ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# పెద్దలను స్మరించి... పూలను కొలిచిన వేళ!

- ఉదయం పెత్తరమావాస్య బియ్యం
- సాయంత్రం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు
- సంస్కృతి సంప్రదాయాలతో కళకళలాడిన గ్రామాలు





**వెంకటాపూర్, అక్టోబర్ 10(జనం సాక్షి):-** వెంకటాపూర్ మండలంలో శనివారం ఒక అద్భుతమైన సాంస్కృతిక సంగమం ఆవిష్కృతమైంది. ఉదయాన్నే చనిపోయిన పెద్దలను తలచుకుంటూ పెత్తరమావాస్య పేరుతో బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని, సాయంత్రం తీరొక్క పూలతో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.గ్రామీణ తెలంగాణలో పితృ అమావాస్యను "పెత్తర మాస"అని పిలుస్తారు. శనివారం ఉదయం నుండే మండలంలోని ప్రతి ఇంట్లో చనిపోయిన తల్లిదండ్రులను, తాత ముత్తాతలను స్మరించుకుంటూ వారి ఫోటోల ముందు బియ్యం, కూరగాయలు, వస్త్రాలు పెట్టి పూజలు చేశారు. పెద్దల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి ఆశీస్సులతో పంటలు, సంతానం వృద్ధి చెందాలని మొక్కుకున్నారు. చాలా మంది తమ ఆడబిడ్డలకు, బ్రాహ్మణులకు బియ్యం ఇచ్చి పెద్దలను తలచుకున్నారు.ఇదే రోజు సాయంత్రం తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ మొదలైంది. మొదటి రోజైన ఎంగిలిపూల బతుకమ్మను ఆడబిడ్డలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహాలయ అమావాస్య రోజున వండిన అన్నంతో పూలను కలిపి కోయడం వల్ల దీనికి ఎంగిలిపూల బతుకమ్మ అని పేరు వచ్చిందని పెద్దలు చెబుతారు.తంగేడు, గునుగు, బంతి పూలతో చిన్నగా బతుకమ్మను పేర్చి, వాకిట్లో పెట్టి మహిళలు, చిన్నారులు ఆడిపాడారు. పితృపక్షం అనే విషాదం ముగిసి, బతుకమ్మ అనే వేడుక మొదలవడం అంటే చావు నుండి బతుకులోకి మారడమే ఈ పండుగలోని గొప్ప తత్వమని పలువురు మహిళలు తెలిపారు. ఒకవైపు గతాన్ని గౌరవిస్తూ పెద్దలకు బియ్యం పెట్టడం, మరోవైపు భవిష్యత్తును స్వాగతిస్తూ పూలను కొలవడం ఇదే తెలంగాణ సంస్కృతి గొప్పతనమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఉదయం పెద్దల దీవెన, సాయంత్రం పూల సోబగుతో మండలంలోని గ్రామాలన్నీ సంస్కృతి సంప్రదాయాలతో కళకళలాడాయి.

# టీపీటీఫ్ మండల అధ్యక్షునిగా చిక్కాల సతీష్ యాదవ్





**పెద్దవంగర అక్టోబర్ 10(జనం సాక్షి )** టీపీటీఫ్ నూతన కమిటీ ఎంపిక. శనివారం పెద్దవంగర మండలం టీపిటీఎఫ్ మండల అధ్యక్షులు గా చిక్కాల సతీష్ ప్రధాన కార్యదర్శిగా వాళ్ళలా శ్రీనివాస్ ఎన్నిక జిల్లా ఉపాధక్షులు, ఎన్నికల అధికారి తండ ప్రభాకర్ ప్రకటించారు. ఎన్నికల పరిశీలకులు జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలు, కళాశాలలు ,యూనివర్సిటీ లను పరిరక్షించు కోవడానికి విద్యార్థులు, ప్రజాస్వామ్య శక్తులు ఉద్యమించాలన్నారు.. రాష్ట్రములో ప్రభుత్వ విద్యా సంస్థలు బాగుచేయకుండా కొత్త పేర్లతో నూతన విద్యా సంస్థలు ఏర్పాటు చేయడం ఎందుకని ప్రశ్నించారు. ఉన్న పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, ఉపాధ్యాయుల నియామకం చేపట్టి వాటిని పరిరక్షించాలని అన్నారు.మండల అధ్యక్షులు చిక్కాల సతీష్,రాష్ట్ర కౌన్సిలర్ ఐలయ్య గారలు మాట్లాడుతూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్లకి ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు..ప్రభుత్వం ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు..పాఠశాలలు కుదించడం సరికాదన్నారు...దీని వల్ల గిరిజన,ఆదివాసీ బిడ్డలు విద్య కు దూరం అవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. తండాకో, గ్రామానికో పాఠశాల అవసరం లేదు అనడం సరికాదన్నారు...నూతన కమిటీ అధ్యక్షులుగా మరోసారి చిక్కాల సతీష్, ప్రధాన కార్యదర్శిగా వాళ్ళలా శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ గా లక్ష్మణ్ ఉపాధ్యక్షులుగా యుగేందర్, లావణ్య, కార్యదర్శులుగా దయాకర్ ఎల్ల గౌడ్, కోట మురళి వివిధ కమిటీల కన్వీనర్లు దేవేందర్, తిరుపతి రెడ్డి, చిరంజీవి, యాకయ్యలూ ఎన్నిక అయ్యారు..నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ,విద్యారంగా, సామాజిక సమస్యల సాధనుకు టీపీటీఫ్ పాటుపడుతుందన్నారు...సంఘా బలోపేతానికి కృషి చేస్తామన్నారు .కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెండ్లి రవీందర్ రెడ్డి, కోట వెంకటేశ్వర్లు, నర్సయ్యలు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ విచ్ఛిన్నానికి 10 ఏళ్లు

- హనుమకొండలో మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం
- డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ధ్వజం
- ఎమ్మెల్యే నాయిని డిసిసి అధ్యక్షులు నేతృత్వంలో ప్రజా సంఘాలతో కలిసి భారీ నిరసన



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 10 (జనం సాక్షి)** ;చారిత్రక నేపథ్యం కలిగిన మహా నగరమైన ఉమ్మడి వరంగల్‌ను ముందస్తు ప్రణాళికలు, శాస్త్రీయ పద్ధతులు లేకుండా అశాస్త్రీయంగా విభజించి నేటికి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ మరియు వివిధ ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో నగరంలో నిరసన ర్యాలీ చేపట్టి కెసిఆర్ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పదేళ్ల కాలంలో జరిగిన నష్టాలను వివరంగా ఎండగట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనా వికేంద్రీకరణ పేరుతో చేసిన తుగ్లక్ నిర్ణయాల వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లా అస్తిత్వమే ప్రశ్నార్థకంగా మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకే భౌగోళిక ప్రాంతంగా, ఒకే సంస్కృతిగా కలిసి ఉన్న వరంగల్ ను వేర్వేరు జిల్లాలుగా విడగొట్టడం ప్రపంచంలోనే ఎక్కడా లేని విచిత్రమైన, అత్యంత దారుణమైన చర్య అని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన జిల్లాల విభజన ఎంత అశాస్త్రీయంగా, అనాలోచితంగా సాగిందో చెప్పడానికి తెలంగాణ సిద్ధాంతకర్త, గౌరవనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జిల్లా నామకరణమే ఒక పెద్ద ఉదాహరణ అని దుయ్యబట్టారు జయశంకర్ సార్ పుట్టింది ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామం. భౌగోళికంగా ఈ గ్రామం ప్రస్తుతం హనుమకొండ/వరంగల్ జిల్లా పరిధిలోకి వస్తుంది. కానీ, సార్ పుట్టిన ఊరును, ఆయన జీవితాంతం గడిపిన వరంగల్ ప్రాంతాన్ని వదిలేసి, ఎక్కడో ఉన్న భూపాలపల్లి జిల్లాకు జయశంకర్ గారి పేరు పెట్టడం గత పాలకుల చారిత్రక తప్పిదానికి, అనాలోచిత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. మహానుభావుల పేరు పెట్టడాన్ని తాము స్వాగతిస్తామని, కానీ వారు పుట్టి పెరిగిన గడ్డకు ఆ గుర్తింపు ఇవ్వకుండా వేరే ప్రాంతాలకు పేర్లు మార్చడం ద్వారా వరంగల్ చారిత్రక వారసత్వాన్ని, సార్ సెంటిమెంట్‌ను కూడా అవహేళన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రస్తుతం మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, నిధులు కేటాయించి, రాబోయే రోజుల్లో యుద్ధప్రాతిపదికన ఈ వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాన్ని పూర్తి చేసి, అధునాతన వైద్య పరికరాలు, సిబ్బందిని అందుబాటులోకి తెచ్చేందుకు రాత్రింబవళ్లు పనులు జరిగేలా ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు. గత పాలకులు పెండింగ్‌లో పెట్టిన హాస్పిటల్‌ను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసే బాధ్యతను మన ప్రభుత్వమే భుజాన వేసుకుందని స్పష్టం చేశారు. ఈ అశాస్త్రీయ విభజన వల్ల వరంగల్ అస్తిత్వానికి, ఇక్కడి ప్రజల భవిష్యత్తుకు జరిగిన ద్రోహాన్ని, నష్టాన్ని సరిదిద్దాల్సిన చారిత్రక బాధ్యత నేడు మనందరిపై ఉందని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా ఛైర్మన్లు, కూడా ఛైర్మన్, పిసిసి సభ్యులు, జిల్లా కమిటీ, డివిజన్, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పూల పండుగకు పల్లెలు పులకింత!

## దేవరుప్పుల మండలమంతా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



**దేవరుప్పుల, అక్టోబర్ 10 (జనం సాక్షి).** దేవరుప్పుల మండలవ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలు ఆలపిస్తూ బతుకమ్మల చుట్టూ ఆడిపాడారు. గ్రామగ్రామాన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పల్లెలన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. పూల సోయగాలు, బతుకమ్మ పాటలు, మహిళల ఆటపాటలతో పల్లె వాతావరణం సందడిగా మారింది. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు, తరతరాలుగా కొనసాగుతున్న సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు నిలిచాయి. సంప్రదాయాలను కాపాడుకుంటూ మహిళలు ఉత్సాహంగా పండుగలో పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

# ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన సంబరాలు



**గూడూరు,అక్టోబర్10(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మను ఆడపడచులు 9రోజులు డిజే అట పాటలతో తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడపడుచులందరు కలసి మొదటి రోజు ఎంగిలిపూల పూలతో నిండుగా బతుకమ్మను పేర్చి వారి ఆత్మ గౌరవానికి తెలంగాణ సంప్రదాయానికి నిలువుటద్దంలా, ప్రకృతిలో సహజంగా లభించే పూలనే దైవంగా భావించే ఆడ బిడ్డల పండుగ బతుకమ్మను దేవాలయాలలో, ముత్యాలమ్మ గుడిలో సాంప్రదాయ బద్దంగా మహిళలు కోలాటలతో డ్యాన్స్ లతో అంగరంగ వైభావంగా నిర్వహిస్తారు.

# నర్సంపేటలో తొలి రోజు బతుకమ్మ ఉత్సవాలు

## మహిళల ఆటపాటలతో సందడిగా మారిన వేడుకలు



**నర్సంపేట అక్టోబర్ 10 (జనం సాక్షి)** నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తొలి రోజు బతుకమ్మ ఉత్సవాలను సంఘం అధ్యక్షుడు కూచన రవీందర్. నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని, రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి, బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. మహిళల సందడి, కోలాటాలు, సంప్రదాయ బతుకమ్మ పాటలతో ఉత్సవ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. మహిళలు ఐకమత్యంతో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. పూల పండుగ బతుకమ్మ మహిళల ఆత్మీయతకు, ఐక్యతకు, తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు శ్రీ సూచన రవీందర్ గారు ప్రకృతి సిద్ధమైన పూల పూజించే పండుగ బతుకమ్మని ఇది తెలంగాణలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిందని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు నర్సంపేట మున్సిపాలిటీ చైర్పర్సన్ శ్రీమతి పెండెం లక్ష్మీ రామానంద్ గారు మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మశాలి కౌన్సిలర్ శ్రీమతి మండల శ్రీదేవి శ్రీనివాస్ గారు ఆడుతూ పాడుతూ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా నాయకురాలు పెండం రాజేశ్వరి మరియు చిలువేరు రజిని భారతి. పాల్గొన్నారు. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బతుకమ్మ పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్ .కోశాధికారి గాజుల రాము. సలహాదారులు పెండం వెంకన్న .మండల శ్రీనివాస్. వెంగళ సదానందం బాలనే బాల్ లింగం రాజు బిక్షపతి తుమ్మ ఏకాంబరం పెండం బిక్షపతి, కోడాటి గోపాలకృష్ణ వెంగళ బిక్షపతి, సదానందం శ్రీరాముల కోటేశ్వర్ బేతి భాస్కర్ మార్త సాంబయ్య గణపురం సురేష్ దేవులపల్లి వేణు జడల శ్రీనివాస్ సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

# గడ్డం కేశవమూర్తికి ఘన సన్మానం



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 10 (జనం సాక్షి) :** టీయూడబ్ల్యూజే ఐజేయు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి జన్మదిన వేడుకలను శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. జర్నలిస్టుల ఐక్యత కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు, జర్నలిస్టులకు మధ్య వారధిగా నిలుస్తూ వార్తా రంగంలో తనదైన పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యదర్శి ఉటుకూరు సాయిరాం, కోశాధికారి విష్ణు వర్ధన్, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, తోట సుధాకర్, రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, తెలంగాణ డిజిటల్ మీడియా ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన నాగరాజు, సీనియర్ జర్నలిస్టులు వేముల రాజేశ్వర్ రావు, దండు మోహన్, రజాక్,, పాషా, సోమనర్సయ్య, దాసరి ధనుంజయ, సలెశేద్ర రవీందర్, చెలిక రాజేంద్ర ప్రసాద్, సిద్దోజు రాకేష్, పలువురు జర్నలిస్టులు పాల్గొని కేశవమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## లబ్ధిదారులకు అండగా ప్రభుత్వం



**తాండూర్, అక్టోబర్ 10(జనం సాక్షి)**మంచిర్యాల జిల్లా :తాండూర్ మండలంలో పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. శనివారం రోజున గౌరవ బెల్లంపల్లి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) గడ్డం వినోద్ వెంకటస్వామి సహకారంతో అర్హులైన లబ్ధిదారులందరికీ కళ్యాణ లక్ష్మి చెక్కులను ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. లబ్ధిదారులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు రాజకీయ నాయకులు పాల్గొన్న వారిలో:న ముడిమడుగుల సురేష్ (తాండూర్ సర్పంచ్) బొలిశెట్టి పద్మజ (రెవెన్యూ ఇన్స్పెక్టర్ – డా. పెద్దబోయిన శంకర్ (తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు)న సిరంగి శంకర్ (మాజీ ఎంపీపీ)న బండి పోశం (మాజీ జెడ్పిటిసి)న తాళ్లపల్లి శంకర్ గౌడ్న మారిశెట్టి శ్రీనివాస్న ఎండి గౌస్న పెద్దబోయిన రవీందర్ తదితరులు ఉన్నారు.

# కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపిక



**బెల్లంపల్లి, అక్టోబర్ 10, (జనంసాక్షి)** బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సిఈఆర్ క్లబ్బులో శుక్రవారం జరిగిన సింగరేణి కంపెనీ లెవెల్ బాడీ బిల్డింగ్ పోటీలలో మందమర్రిలోని కేకే 5 గనిలో ఎలక్ట్రిషన్‌గా పనిచేసే ఇరుకుల రాజు అత్యంత ప్రతిభ కనబరిచి కోలిండియా పోటీలకు ఎంపికయ్యాడు. 80 కిలోల విభాగంలో రాజు పాల్గొన్నాడు. 55 కిలోల విభాగంలో కృష్ణ స్వామి ద్వితీయ స్థానం పొందారు. త్వరలో కోల్ ఇండియా స్థాయిలో జరిగే పోటీలలో రాజు పాల్గొంటారు. రాజు కోల్ ఇండియా పోటీలకు ఎంపిక కావడం పట్ల బెల్లంపల్లి స్కై జిమ్ నిర్వాహకులు పి సదానందం జిల్లా క్యారం అసోసియేషన్ కార్యదర్శి తనుగుల రాజన్న, సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

# మిషన్ భగీరథ నీటిని

## పత్తి చేనుకు వాడుకుంటున్న చిన్న గుడిపేట సర్పంచ్





**భీమిని అక్టోబర్ 10 జనం సాక్షి .** భీమిని మండలంలోని చిన్న గుడిపేట సర్పంచ్ ప్రజల కోసం ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ నీటిని ట్రాక్టర్కు మోటర్ బిగించి పత్తి చేనుకు నీటిని వాడుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాసేవ చేయాల్సిన సర్పంచ్ ప్రజల కోసం ఏర్పాటు చేసిన నీటిని సొంత అవసరానికి వాడుకోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై అక్కడికి వెళ్లి పరిశీలించగా మిషన్ భగీరథ సప్లై పైపుకు మోటర్ బిగించుకొని నీటిని పత్తి చేనుకు పెట్టుకుంటున్నట్లు నిరూపితమైంది. ప్రజలకు నీటిని అందించడంలో శ్రద్ధ చూపని సర్పంచ్ తన పత్తి చేను ఎండిపోయి నష్టం జరగకుండా ఏకంగా మిషన్ భగీరథ మేన్ పైప్ లైన్ కు మోటార్ ను అమర్చుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని ప్రజలు అంటున్నారు ఈ విషయంపై మిషన్ భగీరథ అధికారులు విచారణ జరిపి సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఓ వైపు విమర్శలు.. మరోవైపు మొక్కుబడి సంబరాలు

- దశాబ్ది ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తీరుపై చర్చ
- డ్యాన్స్‌ల హడావుడిలో కిందపడిన కేసీఆర్ చిత్రపటం.. కార్యక్రమంలో అపశ్రుతి
- స్వప్రయోజనాల కోసమే పార్టీ మారారా? అంటూ ప్రజల్లో విమర్శలు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**ఓ వైపు మాజీ ఎమ్మెల్యేపై విమర్శలు పెల్లుబుకుతున్నాయి.. మరోవైపు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అభివృద్ధిని గుర్తుచేస్తూ సంబరాలు.. ఇదీ భూపాలపల్లి జిల్లా ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వ్యవహారశైలి అంటూ రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. పదేళ్ల క్రితం కాంగ్రెస్‌లో కొనసాగిన గండ్ర వెంకటరమణారెడ్డి.. అనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్‌లో చేరి, ఇప్పుడు అదే పార్టీ తరపున కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంపై పలువురు పెదవి విరుస్తున్నారు. రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పార్టీలు మారి, ఇప్పుడు జిల్లా అభివృద్ధి పేరుతో ఉత్సవాలు నిర్వహించడం ఏమిటంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. భూపాలపల్లి జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నేతృత్వంలో పట్టణంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీగా వైద్య కళాశాల మీదుగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అక్కడ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు.

**జిల్లా ఏర్పాటుపై గొప్పలు.. పదేళ్ల తర్వాత సంబరాలా?**

2016 అక్టోబర్ 11న కొత్త జిల్లాల ఏర్పాటుకు ఉత్తర్వులు వెలువడటంతో భూపాలపల్లి జిల్లా ఏర్పాటుకు మార్గం సుగమమైంది. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్, పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయం, ఆసుపత్రి, వైద్య కళాశాల, డిగ్రీ కళాశాల వంటి సంస్థల ఏర్పాటు, సింగరేణి కార్మికుల కోసం క్వార్టర్లు, పేదల కోసం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం వంటి అంశాలను ప్రస్తావిస్తూ కేసీఆర్ పాలనను గండ్ర వెంకటరమణారెడ్డి కొనియాడారు. అయితే, జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఇప్పుడు ఉత్సవాలు నిర్వహిస్తూ గత ప్రభుత్వ ఘనతను చాటుకోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా ఏర్పాటు ఒక కీలక పరిణామమే అయినప్పటికీ, పదేళ్ల క్రితం గండ్ర వెంకటరమణారెడ్డి ఏ పార్టీలో కొనసాగారు. ఆయన అప్పుడు కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు కదా. అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**పార్టీ మార్పుపై ప్రశ్నలు.. రాజకీయ విమర్శలపై చర్చ**

గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న గండ్ర వెంకటరమణారెడ్డి బీఆర్ఎస్‌లో చేరిన రాజకీయ పరిణామాలను గుర్తుచేస్తూ కొందరు విమర్శలు చేస్తున్నారు. అప్పట్లో కాంగ్రెస్ తరపున రాజకీయ ప్రస్థానం సాగించిన నాయకుడు ఇప్పుడు అదే పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించడం రాజకీయాల్లో సహజమే అయినా, పార్టీ మార్పు వెనుక కారణాలు, అప్పటి రాజకీయ వైఖరిపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రత్యర్థి వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. అయితే, పార్టీ మార్పు వెనుక స్వప్రయోజనాలే కారణమనే విమర్శలకు సంబంధించి స్వతంత్రంగా నిర్ధారిత ఆధారాలు లేవన్న విషయాన్ని గమనించాల్సి ఉంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించకుండా రాజకీయ విమర్శలకే ప్రాధాన్యం ఇస్తోందని గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించాలని ప్రతిపక్షాలకు సూచించారు. తెలంగాణలో గతంలో పది జిల్లాలు ఉండగా, కేసీఆర్ ప్రభుత్వం 33 జిల్లాలను ఏర్పాటు చేసి పరిపాలనను ప్రజలకు చేరువ చేసిందని, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ వంటి కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.

**డ్యాన్స్‌ల హడావుడిలో కేసీఆర్ ఫొటో కిందకు!**

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం జరిగిన హడావుడిలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. సంబరాల్లో భాగంగా డ్యాన్స్‌లు ప్రారంభమైన సమయంలో కుర్చీలో ఉంచిన కేసీఆర్ చిత్రపటం కిందపడినట్లు ప్రత్యక్షంగా చూసినవారు చెబుతున్నారు. దీంతో అక్కడున్న కార్యకర్తలు వెంటనే స్పందించి చిత్రపటాన్ని పైకి తీసి తిరిగి కుర్చీలో నిలబెట్టారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయన ఘనతను చాటేందుకు నిర్వహించిన కార్యక్రమంలోనే ఇలా జరగడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో నిమగ్నమై ఉండగా చిత్రపటం కిందపడటాన్ని చూసినవారు ఈ ఘటనపై చర్చించుకున్నారు. కేసీఆర్ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో కనీస జాగ్రత్తలు తీసుకోలేదనే వ్యాఖ్యలు వినిపించాయి. జిల్లా ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ప్రజలకు అభివృద్ధిని గుర్తుచేసే వేదికగా నిలవాల్సి ఉండగా, రాజకీయ విమర్శలు, పార్టీ మార్పుపై చర్చలు, చిత్రపటం కిందపడిన ఘటనతో కార్యక్రమం మరో విధంగా చర్చనీయాంశమైంది. ఉత్సవాల ద్వారా ప్రజలకు ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? అసెంబ్లీలో ఇటీవలె సీఎం రేవంత్ రెడ్డి స్థానిక మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై ఫారెస్ట్ భూములు కాజేసినట్లు విమర్శలు చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఉనికి కోసం ఇదంతా చేస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చలు వినిపిస్తున్నాయి.

# మాదారంలో ‘చేయూత’ పెన్షన్ల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన



**తాండూర్, అక్టోబర్ 10(జనం సాక్షి)**మంచిర్యాల జిల్లా తాండూరు మండలం మాదారం గ్రామపంచాయతీలో శనివారం రోజున ప్రత్యేక అధికారులు పర్యటించారు. చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అందరి ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులకు, వితంతువులకు మరియు ఒంటరి మహిళలకు చేయూత పెన్షన్లను అందించే లక్ష్యంగా గత నెలలో దరఖాస్తులు స్వీకరించింది. ఈ దరఖాస్తులకు సంబంధించి ఇప్పటికే రెండు విడతలుగా సంబంధిత అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పరిశీలించారు. చివరి విడతగా జిల్లా స్థాయి అధికారులు డిపిఎం అన్నాజీ, ఏపిఎం రాజకుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి నిజనిర్ధారణ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాదారం సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పాలన సాగిస్తున్నారని కొనియాడారు. దానిలో భాగంగానే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నారని, అందులో భాగమే ఈ చేయూత పెన్షన్ల పంపిణీ అని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్లు అందించే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు, నాయకులకు ఎమ్మెల్యే ఆదేశించారని చెప్పారు. గత నెల చివరి వరకు దరఖాస్తులు స్వీకరించినందున, అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్ల కింద ఆర్థిక భరోసాను కల్పిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాదారం ఉపసర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, రాజీవ్ నగర్ ఉపసర్పంచ్ కాపర్తి సుభాష్, కాంగ్రెస్ నాయకులు అసంపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెపిల్లలు మృతి



మరిపెడ అక్టోబర్ 10(జనం సాక్షి) : మరిపెడ మండలం ఊకల్ గ్రామానికి చెందిన బోయిన వెంకన్న బోరవెంకన్న బోర గంగయ్య లకు చెందిన గొర్రె పిల్లల పై మరిపెడ మండల కేంద్రం లో హౌసింగ్ బోర్డు సమీపంలో సాయంత్రం సమయంలో కుక్కలు వెంటాడి దాడి చేసిన ఘటన లో 20 గొర్రెపిల్లు మృతి గొర్రెపిల్లల మృతితో ఆవేదన తో రోదిస్తూ ఇల్లు ఊరు వదిలి గొర్రెల పెంపు కోసమే ఎండ అనక వాన అనక హర్నిశహలు శ్రమస్తూ ఇలా వృద్ది చెందుతున్న క్రమంలో ఇలా కుక్కల దాడిలో గొర్రెపిల్లలు మరణించడం తో మా ఇన్ని రోజుల శ్రమ వృధా అయ్యింది అని రోదనలు చేశారు మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని ఇలా ఎటువంటి సంభందం లేకుండా ఊరిపై పెరుగుతున్న కుక్కలను నివారించాలని మనుషులపై కూడా దాడి చేస్తాయి అని మాకు జరిగిన నష్టం మరొకరికి జరగకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

# కాటారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్**

కాటారం అక్టోబర్ 10 (జనం సాక్షి): జిల్లాలో పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ శనివారం కాటారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ పోలీసు స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, కేసులను నాణ్యతతో దర్యాప్తు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



# బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



బెల్లంపల్లి, అక్టోబర్ 10, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలో శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 25 ఏళ్ల సేవా, అంకితభావం సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆ విభాగం జిల్లా కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షుడు పట్టి వెంకట కృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీదేవి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వంగపల్లి వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ నల్లుల సంగీత, జిల్లా కార్యదర్శులు రాచర్ల సంతోష్ కుమార్, వైద్య శ్రీధర్, పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి, మండలాల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్, గజెల్లి రాజ్ కుమార్, అంగలి శేఖర్, కొంక సత్యనారాయణ, సీనియర్ నాయకులు పులిగం తిరుపతి, మద్దెల శ్రీనివాస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి లాన్ టెన్నిస్ పోటీల్లో ద్వితీయ స్థానం



నెన్నెల, అక్టోబర్ 10 (జనంసాక్షి) : ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ గేమ్స్ లో భాగంగా రాష్ట్రస్థాయిలో హైదరాబాదులో నిర్వహించిన లాన్ టెన్నిస్ పోటీలలో జి రాజేష్ బాబు ద్వితీయ స్థానం సంపాదించారు. బెల్లంపల్లి నియోజక వర్గంలోని నెన్నెల జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న రాజేష్ అత్యంత ప్రతిభ చూపెట్టి ఈ పోటీల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా పలువురు రాజేష్ ను అభినందించారు.

# ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు..



పెద్దవంగర అక్టోబర్ 10(జనం సాక్షి) : మండల వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. బతుకమ్మల చుట్టూ చేరిన మహిళలు ఆటపాటలతో సందడి చేస్తూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతను, ఐక్యతను చాటిచెప్పారు. పూలతో అలంకరించిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకున్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



తాండూర్,అక్టోబర్ 10(జనం సాక్షి) : మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని అచలాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ శనివారం ఘనంగా జరిగింది. బెల్లంపల్లి శాసనసభ్యులు గౌరవనీయ శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి చేతుల మీదుగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు ఆధ్వర్యంలో పట్టణ క్యాంపు కార్యాలయంలో ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అచలాపూర్ సర్పంచ్ స్రవంతి-శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పెద్దబోయిన శంకర్, మాజీ జడ్పీటీసీ బండి పోశం, యూత్ వైస్ ప్రెసిడెంట్ దుర్గం రామకృష్ణ, ఐ ఎన్ టి యు సి నాయకులు రాజన్న, దాగం పాపయ్య, కొండ శ్రీనివాస్, అలాగే ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులపై ఒత్తిడి చేయం



రామకృష్ణాపూర్, అక్టోబర్ 10(జనంసాక్షి): క్యాతనపల్లి మునిసిపాలిటీ కార్యాలయంలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులపై సూపర్వైజర్ శ్రీనివాస్ పని ఒత్తిడి భారాన్ని పెంచుతున్నారని మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు ఆరోపించారు. ఈ మేరకు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సూపర్వైజర్ ను విధుల నుండి తొలగించాలని శనివారం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ జనాభా ఆధారంగా పనిచేస్తున్నటువంటి కార్మికులపై అదనపు భారాన్ని మోపిస్తూ, పని భారాన్ని మున్సిపాలిటీ అధికారులు పెంచుతున్నారని సదరు కార్మికులు వాపోయారు. 22 వార్డులలో అన్ని రకాలుగా పారిశుద్ధ్య పనులు చేపిస్తున్న సూపర్వైజర్ శ్రీనివాస్ పై వస్తున్న అసత్య ఆరోపణలను సంబంధిత అధికారులు ఖండించారు. నిబంధనలకు లోబడి మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా కార్మికులతో పనిచేయిస్తున్నామే తప్ప ఎటువంటి అదనపు భారాలను కార్మికులపై మోపడం లేదని కమిషనర్ మురళీకృష్ణ వివరణ ఇచ్చారు.

# ఎస్జిఎఫ్ అండర్ 19 క్రికెట్ క్రీడాకారుల ఎంపిక



బెల్లంపల్లి అక్టోబర్ 10, (జనంసాక్షి) : బెల్లంపల్లి లోని ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీలో ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ఎస్జిఎఫ్ అండర్ 19 క్రికెట్ బాల బాలికల ఎంపిక శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు వందమంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో నుంచి 22 మంది విద్యార్థులను ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. త్వరలో ఉమ్మడి జిల్లా జట్టు ఫైనల్ ఎంపిక నిర్వహిస్తామని ఎస్జిఎఫ్ కార్యదర్శి, ఫిజికల్ డైరెక్టర్ బాబురావు తెలిపారు. ఈ పోటీలలో పెద్దనపల్లి సర్పంచ్ శరత్, మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ముఖ్య కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, అభ్యాస కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఓటు హక్కు కోసం పోరాడితే లాఠీచార్జీలా?



దేవరుప్పుల అక్టోబర్ 10 (జనం సాక్షి): ఢిల్లీలో ప్రజాస్వామ్య నిరసనకారులపై నిర్బంధాలు, లాఠీచార్జ్ చేయడాన్ని తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు ఇప్ప పృథ్వీ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఓటు హక్కును పరిరక్షించాలని ప్రశ్నిస్తే అణచివేత చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను రద్దు చేయాలని, ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల గొంతును లాఠీలతో నొక్కలేరని స్పష్టం చేశారు.



# ఎంగిలిపూల బతుకమ్మతో సంబరాలు ప్రారంభం

గోవిందరావుపేట(జనంసాక్షి) : మండలంలో అన్ని గ్రామాలలో మహిళలు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ప్రారంభించినారు. ఎంగిలిపూల బతుకమ్మతో మండలంలో తొమ్మిది రోజుల పాటు పూల పండుగ సంబరాలు ప్రారంభమయ్యాయి.

# సిర్పూరు శ్రీ బాలాజీ దసరా బ్రహ్మోత్సవాలు

సిర్పూర్ టి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి): కలియుగ ప్రత్యక్ష దైవం, తెలంగాణ తిరుమలగా పేరుగాంచిన సిర్పూరు శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి దసరా వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేసారు. స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి 11-10-2026 ఆదివారం నుండి ఆశ్వీయుజ శుద్ధ విజయదశమి 20-10-2026 మంగళవారం వరకు ఈ బ్రహ్మోత్సవ వేడుకలు కన్నులపండువగా సాగనున్నాయి. స్వామి వారిని దర్శించుకుని తరించేందుకు భక్తుల కోసం రోజువారీ వాహన సేవలు, విశేష పూజా కార్యక్రమాల వివరాలను ఆలయ కమిటీ ప్రకటించారు. ఆ పది రోజుల ఉత్సవాల పూర్తి వివరాలు. మొదటి రోజు 11-10-2026, ఆదివారం, పాడ్యమి, బ్రహ్మోత్సవాల తొలి రోజు సాయంత్రం 7:30 గంటల నుండి శ్రీవారికి చిన్న పల్లకి సేవతో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమవుతాయి. రెండవ రోజు 12-10-2026, సోమవారం, విదియ కల్పవృక్ష వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు. మూడవ రోజు 13-10-2026, మంగళవారం తదియ, హంస వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు.